యాడ్స్ తక్కువ ధరకే
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లాలకు విస్తరించిన 'రాయల్ జర్నలిజం' దిన పత్రిక నందు శుభాకాంక్షలు, వ్యాపార ప్రకటనలు, క్లాసిఫైడ్స్, లీగల్ ప్రకటనలు వంటి ఏ ఇతర ప్రకటనలైనా అతి తక్కువ ధరలకే ప్రచురించ బడును
( ప్రకటన ఇచ్చిన వారికి ఆ రోజు దిన పత్రిక లు రెండు ఉచితముగా అందించబడును )
పూర్తి వివరములకు : 6281086394 ను సంప్రదించగలరు
ఎడిటర్ : చల్లా శ్రీకాంత్


# రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 201 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శనివారం 17 ఆగష్టు 2024 | పేజీలు : 8 వెల :రూ 2-00
GUNTUR | VOL-01 | ISSUE - 201 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 17 SATURDAY AUGUST 2024 | PAGES : 8 | Rs :2-00


## ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం



శ్రీహరికోట: ఇస్రో చేపట్టిన ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతమైంది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని షార్ నుంచి ఈ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం ద్వారా 175 కిలోల ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. మొత్తం 17 నిమిషాల పాటు ఈ ప్రయోగం సాగింది. విపత్తు నిర్వహణలో సమాచారం ఇచ్చేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వతాలపై ఇది పర్యవేక్షించనుంది. ఇస్రోకు చెందిన యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో ఈవోఎస్‌ను అభివృద్ధి చేశారు. ఇందులో ఉండే ఎలక్ట్రో ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ (ఈవోఐఆర్) పేలోడ్ మిడ్-వేవ్, లాంగ్ వేవ్ ఇన్‌ఫ్రా-రెడ్‌లో చిత్రాలను క్యాప్చర్ చేస్తుంది. విపత్తు నిర్వహణలో ఈ సమాచారం ఉపయోగపడుతుందని ఇస్రో పేర్కొంది. ప్రయోగం విజయవంతం కావడంతో శాస్త్రవేత్తలను ఇస్రో ఛైర్మన్ అభినందించారు. ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయంవతం పట్ల ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. భారత అంతరిక్ష నైపుణ్య కీర్తి మరోసారి సత్తా చాటిందని పేర్కొన్నారు. ఇస్రో బృందం భవిష్యత్ ప్రయత్నాలకు శుభాకాంక్షలు తెలిపారు.

## బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు.. మోదీకి ఫోన్ చేసిన యూనస్



దిల్లీ: బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై జరుగుతోన్న దాడులపై అంతర్జాతీయంగా ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీ )కి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ సారథి మహమ్మద్ యూనస్ ఫోన్ కాల్ చేశారు. ఈ విషయాన్ని మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ''బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి నుంచి ఫోన్‌కాల్ వచ్చింది. ప్రస్తుత పరిణామాలపై ఇద్దరం మాట్లాడుకున్నాం. ప్రజాస్వామ్యం, సుస్థిరత, శాంతియుత, ప్రగతిశీల ప్రభుత్వానికి భారత్ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించాను. బంగ్లాలోని హిందువులు, మైనార్టీలకు భద్రత కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు'' అని ఎక్స్ వేదికగా మోదీ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిన్న ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మోదీ మాట్లాడుతూ.. ''బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువుల భద్రత విషయంలో 140 కోట్ల మంది భారతీయులు ఆందోళనలో ఉన్నారు. భారత్ ఎప్పుడూ బంగ్లాదేశ్ పురోగతిని ఆశించే శ్రేయోభిలాషి. త్వరలోనే అక్కడి పరిస్థితులు సాధారణస్థితికి వస్తాయని ఆశిస్తున్నాను. అక్కడ ఉన్న మైనార్టీలు, హిందువుల సురక్షితను భారత్ కోరుకుంటోంది" అని తన ప్రసంగంలో పేర్కొన్నారు. యూనస్ కూడా ఇటీవల మైనారిటీలు, హిందువులపై జరుగుతున్న దాడులపై స్పందించారు. "హక్కులు అందరికీ సమానం. మానవులంతా ఒకటే.. మన హక్కులు ఒకటే. మన మధ్య భేదాలకు తావు లేదు. దయచేసి సంయమనం పాటించండి. సమస్యల పరిష్కారంలో విఫలమైతే విమర్శించండి. మతమేదైనా ప్రజాస్వామ్యంలో అందరం మనుషులమే. సంస్థాగత ఏర్పాట్లలో లోపాల వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. వీటిని పరిష్కరించాల్సిన అవసరం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల అంశంపై తలెత్తిన నిరసనలు హింసాత్మకంగా మారడంతో అధికార ప్రభుత్వం కూలిపోయింది. దీంతో ప్రధాని షేక్‌హసీనా రాజీనామా చేసి దేశాన్ని వీడి.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ఈ నేపథ్యంలో నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది.

## ప్రతి విషయాన్నీ భాజపా రాజకీయం చేస్తోంది



లఖ్‌నవూ: పశ్చిమ్ బెంగాల్‌లో వైద్యురాలిపై హత్యాచార ఘటన విషయంలో భాజపా రాజకీయ లబ్ధి చేకూర్చుకునేందుకు ప్రయత్నిస్తోందని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ విమర్శించారు. శుక్రవారం ఆయన స్వాతంత్ర్య సమరయోధురాలు మహారాణి అవంతీబాయి లోధీ జయంతిని పురస్కరించుకుని ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా మహిళలపై ఎటువంటి ఘటనలు జరిగినా వాటికి వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కోల్‌కతా వైద్యురాలి హత్యాచార ఘటనను భాజపా రాజకీయం చేసి రాద్ధాంతం సృష్టిస్తోందంటూ మండిపడ్డారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఒక మహిళేనని.. అక్కడ జరిగిన ఘటనపై ఆమె చర్యలు తీసుకుంటారని చెప్పారు. కానీ, కొందరు భాజపా నేతలు ఇతరులను విమర్శించి పరువు తీస్తుంటారన్నారు. యూపీలో జరగనున్న ఉప ఎన్నికల్లో కమలాన్ని ప్రజలు ఓడిస్తారన్నారు. ఎన్నికల్లో ఆ పార్టీ నల్లధనాన్ని ఉపయోగించే తీరు మరచిపోలేనిదని తెలిపారు. దేశం ముందున్న అతిపెద్ద సవాళ్లు ద్రవ్యోల్బణం తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమేనని అన్నారు.

## కూటమి సర్కార్‌లో వైసీపీకి తొలి విజయం..! అక్కడ మారనున్న లెక్క..!




విశాఖపట్నం: ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం భారీ మెజార్టీతో కొనసాగినా తాజా సార్వత్రిక ఎన్నికల్లో అధికారం చేతులు మారడంతో ఆ పార్టీ పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. ముఖ్యంగా రాష్ట్ర అసెంబ్లీలో కేవలం 11 సీట్లతో అతి బలహీన ప్రతిపక్షంగా ఉన్న వైసీపీకి ఇప్పుడు చావో రేవో అన్నట్లుగా రాజకీయం చేయాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఇలాంటి తరుణంలో ఆ పార్టీకి భారీ ఊరటనిచ్చే విజయం ఒకటి ఇవాళ వరించింది. దీంతో వైసీపీ శ్రేణులు ఆనందంలో మునిగిపోతున్నాయి. రాష్ట్రంలో గతంలో విశాఖ స్థానిక సంస్థల కోటా నుంచి వైసీపీ ఎమ్మెల్సీగా ఎన్నికైన వంశీకృష్ణ యాదవ్ ఆ పార్టీకి గుడ్ బై చెప్పి ఎన్నికలకు ముందు జనసేనలో చేరిపోయారు. దీంతో ఆయనపై అనర్హత వేటు పడింది. ఈ నేపథ్యంలో విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ సీటుకు ఉపఎన్నిక అనివార్యమైంది. అయితే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నా వైసీపికి మాత్రం విశాఖ స్థానిక సంస్థల సీటులో భారీ మెజార్టీ ఉంది. దీంతో కూటమి పోటీ నుంచి తప్పుకుంది. ఈ నేపథ్యంలో వైసీపీ నుంచి విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నికల్లో పోటీ చేసిన బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రిటర్నింగ్ అధకారి ఇవాళ ప్రకటన చేశారు. బొత్సకు పోటీగా స్వతంత్ర అభ్యర్థి షేక్ సఫీ నిలబడినా చివరి నిమిషంలో నామినేషన్ ఉపసంహరించుకోవడంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఈ నెల 30న జరగాల్సిన ఎన్నిక అవసరం లేకుండా పోయింది. ఇప్పుడు బొత్సను మండలిలో విపక్ష నేతగా నియమించేందుకు జగన్ ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే మండలిలో విపక్ష నేతగా ఎన్నికైన అప్పిరెడ్డి స్థానంలో త్వరలో బొత్సను నియమించే అవకాశముంది.

## ఎవరి ఆదేశంతో దాడికి పాల్పడ్డారు?.. జోగి రమేశ్‌కు పోలీసుల ప్రశ్నల వర్షం



అమరావతి: చంద్రబాబు నివాసంపై దాడి కేసులో వైకాపా నేత, మాజీ మంత్రి జోగి రమేశ్‌ను మంగళగిరి పోలీసులు సుదీర్ఘంగా విచారించారు. సుమారు గంటా నలభై నిమిషాల పాటు జోగి రమేశ్‌ను ప్రశ్నించారు. ఆ రోజు దాడికి సంబంధించిన వివరాలను పోలీసులు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని వాహనాల్లో వచ్చారు? ఎంత మంది దాడిలో పాల్గొన్నారు? ఎవరి ఆదేశంతో దాడికి పాల్పడ్డారు? దాడికి ముందస్తు ప్రణాళిక రచించారా? అనే కోణంలో పోలీసులు విచారణ చేశారు. జోగి రమేశ్‌తో పాటు ఆయన డ్రైవర్ తాండ్ర రాముని పోలీసులు ప్రశ్నించారు. ఈ కేసును న్యాయస్థానంలో ఎదుర్కొంటామని విచారణ అనంతరం జోగి రమేశ్ చెప్పారు. తనపై కక్షతో ప్రభుత్వం ఈ కేసు పెట్టిందని ఆరోపించారు. పోలీసులు అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చానన్నారు. అయ్యన్నపాత్రుడు జగన్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు మనస్తాపం చెంది.. చంద్రబాబుకి తన నిరసన తెలపాలనే ఉద్దేశంతోనే అక్కడికి వెళ్లానని చెప్పారు. అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలో నోటిఫికేషన్ ఇచ్చిన భూమి మాత్రమే తన కుమారుడు కొనుగోలు చేశారన్నారు. ఈ విషయంలో అన్ని వివరాలు మీడియా ముందు ఉంచుతానన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని సూచించారు.

## ఏపీలో మల్టీ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్



అమరావతి: కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ.. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఐఐ ద్వారా అమరావతిలో గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ఏర్పాటుపై చర్చించారు. ఆర్థికాభివృద్ధిపై టాస్క్‌ఫోర్స్ సిఫార్సులకనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సీఐఐ ఇండస్ట్రీ ఫోరమ్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్టు సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు చేశారు. సీఐఐ మల్టీ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్, సీఐఐ మోడల్ కెరీర్ సెంటర్ వంటి కార్యక్రమాల ద్వారా ఏపీ యువతలో నైపుణ్యాలు, ఉపాధిని పెంపొందించడంపై దృష్టి పెడతామని సీఎం తెలిపారు.

## జమ్మూకశ్మీర్, హరియాణాలకు మోగిన ఎన్నికల నగారా.. షెడ్యూల్ ఇదే..



దిల్లీ: దేశంలో మరోసారి ఎన్నికల నగారా మోగింది. జమ్మూకశ్మీర్, హరియాణాల్లో అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూ కశ్మీర్‌లో తొలిసారి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి.

**జమ్మూ కశ్మీర్‌లో మూడు దశల్లో..**

జమ్మూ కశ్మీర్‌లో మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడించారు. మొత్తం 90 స్థానాలకు గాను సెప్టెంబర్ 18 (24 స్థానాలకు), 25న (26 స్థానాలకు), అక్టోబర్ 1న (40 స్థానాలకు) పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

**హరియాణాలో అక్టోబర్ 1న పోలింగ్**

హరియాణాలో 90 అసెంబ్లీ స్థానాలకు గాను అక్టోబర్ 1 న పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

**15 ఏళ్లలో తొలిసారి..**

మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించడం గత మూడు పర్యాయాలుగా కొనసాగుతోంది. అయితే, జమ్మూకశ్మీర్‌లో భారీ స్థాయిలో బలగాలను మోహరించే అవకాశం ఉండటంతో వీటిని వేర్వేరుగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. అందుకే జమ్మూకశ్మీర్, హరియాణా రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు జరపాలని నిర్ణయించినట్లు తెలిపింది. మరోవైపు, వర్షాలతోపాటు వినాయక చవితి, నవరాత్రి, దీపావళి వంటి పండగలు వరుసగా ఉండటంతో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు ఆలస్యంగా నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొంది. సరైన సమయంలో వాటిని నిర్వహిస్తామని తెలిపింది. మహారాష్ట్ర, ఝార?ండ్, దిల్లీ అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించే అవకాశం కనిపిస్తోంది.

## జిల్లా కేంద్రంగా హిందూపురాన్ని చేయాలి: బాలకృష్ణ



హిందూపురం: సత్య సాయి జిల్లా హిందూపురంలో ఎమ్మెల్యే బాలకృష్ణ అన్న క్యాంటీన్లను రెండు చోట్ల ప్రారంభించారు. స్వయంగా పేదలకు భోజనాన్ని వడ్డించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని బసవతారకం ఆసుపత్రిలో జెండా వందనం చేసి తల్లిని స్మరించుకున్నాను. ఈ రోజు ఎన్టీఆర్ పేరుతో ఏర్పాటైన అన్న క్యాంటీన్లను ప్రారంభించి అన్న పేరు స్మరించుకున్నాను. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రావడం.. అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉంది. పేదలకు మూడు పూటలా కడుపునిండా భోజనం అందించాలనే ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే వంద అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. భవిష్యత్తులో మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తాం. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తున్నారు""హిందూపురం అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ. 90 కోట్లు మంజూరు చేస్తారు. భవిష్యత్తులో కూడా మరిన్ని నిధులు వస్తాయి. హిందూపురం అంటే చంద్రబాబుకు ఎనలేని అభిమానం. అందుకే పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేశారు. జిల్లాకు సత్యసాయి పేరు అలానే ఉంచి.. జిల్లా కేంద్రంగా హిందూపురాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం" అని బాలకృష్ణ పేర్కొన్నారు.

## సీఎం అభ్యర్థి ఎవరైనా మద్దతిస్తా.. ఉద్ధవ్ ఠాక్రే వ్యాఖ్యలు



ముంబయి: మహారాష్ట్ర ఎన్నికల వేళ శివసేన యూబీటీ నేత ఉద్ధవ్ ఠాక్రే ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మహా వికాస్ అఘాడీ తరఫున కాంగ్రెస్, ఎన్సీపీ ఎవరిని సీఎం అభ్యర్థిగా నిలబెట్టినా తాను మద్దతు ఇస్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు మహారాష్ట్ర ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా పేర్కొన్నారు. ఈమేరకు మహావికాస్ అఘాడీ కార్యకర్తల సమావేశంలో ఆయన శుక్రవారం మాట్లాడారు. "ఎంవీఏ తరఫున ఎవరిని సీఎం అభ్యర్థిగా ప్రకటించినా నేను మద్దతిస్తా. ఈ పోరాటం నాకోసం కాదు. మహారాష్ట్ర ఆత్మగౌరవం కోసం" అని ఉద్ధవ్ అన్నారు. ఎన్నికల్లో ఎవరు ఎన్ని సీట్లు గెలుస్తారనే దానికన్నా ముందు ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించడం ముఖ్యమని పేర్కొన్నారు. కూటమి తరఫున కార్యకర్తలంతా ఎన్నికల్లో ఉద్యమకారుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం వేళ సెక్యులర్ సివిల్ కోడ్ కోసం ప్రధాని మోదీ పిలుపునివ్వడంపైనా ఉద్ధవ్ స్పందించారు. హిందుత్వను ఆయన వదిలేశారా? అని ఆశ్చర్యం వ్యక్తంచేశారు. భాజపాకు సొంతంగా మెజారిటీ ఉంటే వక్ఫ్ బిల్లును పార్లమెంట్‌లో ఎందుకు పాస్ చేయించుకోలేకపోయారని ప్రశ్నించారు. మహారాష్ట్ర సహా ఝార?ండ్, హరియాణా, జమ్మూకశ్మీర్ ఎన్నికలకు సంబంధించి ఈ సాయంత్రం ఈసీ షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## నిజమైన విజేతవు నీవే బంగారం!

క్రీడలే జీవితంగా భావించే వారు తమ జీవితకాలంలో కనీసం ఒక్కసారైనా ఒలింపి క్స్‌లో పతకం సాధించాలని కోరుకొంటారు. పతకం కోసం అహరహం శ్రమిస్తూ సంవ త్సరాల తరబడి సాధన చేస్తూ ఉంటారు. అయితే... గెలుపు, ఓటమితో సంబంధం లేని ఓ సాంకేతిక కారణంతో స్వర్ణపతకం చేజారితే... కనీసం రజత పతకమైనా దక్కకుంటే అంతకుమించిన విషాదం మరొకటి ఉండదు. ప్రస్తుత ప్యారిస్ ఒలింపిక్స్ మహిళల కుస్తీ 50 కిలోల విభాగంలో భారత మల్లయోధురాలు వినేశ్ పోగట్‌కు అదే పరిస్థితి ఎదు రయ్యింది. వంద గ్రాముల అదనపు బరువు కొండంత దురదృష్టాన్ని, గుండెబరువును మిగిల్చింది. ఒలింపిక్స్‌లో పతకం మినహా ప్రపంచ కుస్తీలోని అన్ని రకాల పోటీలలో పతకాలు సాధించిన ఘనత వినేశ్‌కు ఉంది. 49 కిలోలు, 50 కిలోలు, 53 కిలోల విభాగాలలో పాల్గొంటూ చెప్పుకోదగ్గ విజయాలు, ఎన్నో పతకాలు సాధించిన ఘనత ఉంది. ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్, ప్రపంచ పోటీలలో సైతం స్వర్ణ, కాంస్య పతకాలు సాధించిన వినేశ్‌కు ఒలింపిక్స్ పతకం మాత్రం గత పుష్కరకాలంగా అందని ద్రాక్షలా ఉంటూ వచ్చింది. 2016 రియో ఒలింపిక్స్‌లో పాల్గొంటూ గాయంతో వైదొలిగిన వినేశ్ 2020 టోక్యో ఒలింపి క్స్‌లో మాత్రం స్థాయికి తగ్గట్టుగా రాణించలేకపోయింది. ఇక 2024 ప్యారిస్ ఒలింపిక్స్ ప్రారంభానికి కొద్దిమాసాల ముందు వినేశ్ న్యాయం కోసంముందుగా రోడ్లు, ఆ తరువాత న్యాయస్థానాల మెట్లు ఎక్కి పోరాడాల్సి వచ్చింది. అంతర్జాతీయ కుస్తీ పోటీలలో పాల్గొంటూ, దేశానికి పతకాలతో ఖ్యాతి తెస్తున్న ఏడుగురు మహిళా వస్తాదులపై బీజేపీ మాజీ ఎంపీ, జాతీయ కుస్తీ సమాఖ్య మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్, ఆయన పరివారం లైంగిక వేధింపులకు పాల్పడటానికి నిరసనగా భజరంగ్ పూనియా, సాక్షి మాలిక్ లాంటి దిగ్గజ వస్తాదులతో కలసి వినేశ్ గొప్ప పోరాటమే చేసింది. చివరకు ఢిల్లీ పోలీసుల కాఠిన్యాన్ని రుచి చూడాల్సి వచ్చింది. న్యాయస్థానాల జోక్యంతో బ్రిజ్ భూషణ్ అధ్యక్షపదవిని వీడక తప్పలేదు. మొక్కవోని దీక్షతో, మోకాలి శస్త్ర చికిత్సను సైతం భరించి, పోరాడి ప్యారిస్ ఒలింపిక్స్ 50 కిలోల విభాగంలో పాల్గొనటానికి అర్హత సంపాదించింది. 53 కిలోల విభాగంలో తనకు అవకాశం లేకపోడంతో యాభై కిలోల విభాగంలో పాల్గొనటం కోసం బరువు తగ్గించుకొని మరీ ప్యారిస్‌లో అడుగుపెట్టింది. మహిళా కుస్తీ 50 కిలోల విభాగం పోటీల తొలిరోజున 50 కిలోల బరువుతోనే జపాన్, ఉక్రెయిన్, క్యూబా బాక్సర్లను చిత్తు చేయడం ద్వారా ఫైనల్లో అడుగు పెట్టింది. వినేశ్ ఫైనల్స్ చేరడంతో బంగారు పతకం ఖాయమనే శతకోటి భారత క్రీడాభిమానులు ఆశ పడ్డారు. కానీ జరిగింది వేరు. అంతర్జాతీయ కుస్తీ సమాఖ్య నిబంధనల ప్రకారం పోటీలు జరిగే ప్రతి రోజూ వివిధ విభాగాలలో పోటీకి దిగే వస్తాదుల బరువును చూసిన తరువాతే పోటీకి అనుమతిస్తారు. అయితే...పోటీల తొలిరోజున 50 కిలోల బరువున్న వినేశ్... స్వర్ణపతకం కోసం పోటీపడే రోజున మాత్రం 100 గ్రాముల బరువు అదనంగా ఉండడంతో అనర్హత వేటు వేశారు. బరువును నియంత్రించుకోడం కోసం ఫైనల్‌కు ముందురోజు రాత్రి వినేశ్, ఆమె శిక్షకులు చేయని ప్రయత్నం అంటూ ఏమీలేదు. తెల్లవార్లూ నడకతో, సైక్లింగ్ చేస్తూ, విపరీతమైన వేడితో ఉండే ఆవిరి గదిలో వినేశ్ గడిపింది. చివరకు బరువు తగ్గించుకోవటం కోసం శిరోజాలను సైతం కత్తిరించుకొన్నా ప్రయోజనం లేకపోయింది. వంద గ్రాముల అదనపు బరువు కారణంగా బంగారు పతకం కోసం పోటీ పడే అవకాశాన్ని కోల్పోడంతో పాటు... కనీసం రజత పత కానికి సైతం నోచుకోలేకపోయింది. అదనపు బరువు నిబంధన కారణంగా వినేశ్‌కు బంగారు పతకం పోరులో పాల్గొనే అవకాశాన్ని నిరాకరించడం గుండె కోతను మిగిల్చింది. వినేశ్‌తో పాటు కోట్లాది క్రీడాభి మానులు, యావత్ భారతజాతి తల్లడిల్లిపోయింది. అదనంగా ఉన్న 100 గ్రాముల బరువే తనకు ఒలింపిక్స్ పతకం సాధించే అవకాశం లేకుండా చేయటాన్ని జీర్ణించుకోలేని వినేశ్ అర్ధంతరంగా రిటైర్మెంట్ ప్రకటించింది. వినేశ్‌కు న్యాయం చేయాలంటూ అంతర్జాతీయ ఒలింపిక్స్ సంఘానికి భారత కుస్తీ సమాఖ్య అప్పీలు చేసింది. ఫైనల్ బరిలో దిగకుండానే సర్వం కోల్పోయిన వినేశ్‌కు కనీసం రజత పతకమైనా ఇవ్వాలంటూ మొరపెట్టుకొన్నారు. రజత పతకాలు ఇద్దరికీ ఇచ్చినా ఇబ్బంది రాదని అంటున్నారు. వినేశ్‌కు ప్రధాని, కేంద్ర క్రీడామంత్రితో భారత ఒలింపిక్స్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉషతో పాటు పలు వురు క్రీడాదిగ్గజాలు, సింధు లాంటి ఒలింపియన్లు అండగా నిలిచారు. ప్రతిభకు, బరువుకు సంబంధం ఏంటని పలు వురు నిపుణులు, ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు. 100 గ్రాముల అదనపు బరువుతో ప్రత్యర్థికి జరిగే నష్టమేంటని నిలదీస్తున్నారు. హార్మోనుల అసమతౌల్యత వల్ల మహిళల బరువు తరచూ మారిపోతూ ఉంటుందని, ఈ అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకొని మినహా యింపు ఇవ్వాలంటూ సూచిస్తున్నారు. భారత ఒలింపిక్స్ సంఘం మొరను అంతర్జా తీయ ఒలింపిక్స్ సంఘం ఆలకించినా... ఆలకించ కున్నా, కనీసం రజత పతకం ఇచ్చినా, ఇవ్వకున్నా... నిజమైన విజేతగా కోట్లాది మంది క్రీడాభిమానుల గుండెల్లో వినేశ్ పోగట్ నిలిచిపోతుంది.

# మాల మహానాడు కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షునిగా కృష్ణప్ప ఏకగ్రీవం: డాక్టర్ యామల సుదర్శన్



(రామసముద్రం). ఆగస్టు 16 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల మాల మహానాడు నాయకులు రామసముద్రం చెక్పోస్ట్ లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వర్గీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపం నందు నిర్వహించిన మాల మహానాడు కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ డాక్టర్. యమాల సుదర్శన్ మాట్లాడుతూసుప్రీం కోర్ట్ ధర్మశానం ఏడుగురు సభ్యుల బెంచ్ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి చంద్ర సుడ్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ను రాష్ట్రాల పరిధిలోనే వర్గీకరణ చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు ఏతిరేకిస్తూ భవిషత్తు కార్యాచరణ గురించి దిశా నిర్దేశం చేశారు. ఈనెల 21వ తేదీ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ యొక్క ఈ యొక్క వర్గీకరణను వ్యతిరేకించాలని లేకపోతే రేపు భవిష్యత్తు అంధకారంలోకి వెళ్ళిపోతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు లోన చైతన్యం రావాలని కలిసికట్టుగా పోరాటాన్ని కొనసాగించాలని తెలిపారు. అనంతరం రామసముద్రం మాల మహానాడు కమిటీనిఎన్నుకోవడం జరిగింది.

**నూతన కమిటీ సభ్యులు :** మాల మహానాడు అధ్యక్షునిగా టి కృష్ణప్ప మట్లవారిపల్లి, గౌరవాధ్యక్షులుగా కొమ్ము నారాయణస్వామి, ఉపాధ్యక్షులుగా మెకానిక్ వెంకటేష్, కె రమణప్ప, ప్రధాన కార్యదర్శి శివ, సహాయ కార్యదర్శులుగా నరసింహులు, శివప్ప, ప్రచార కార్యదర్శులు కృష్ణప్ప, విజయ్, కోశాధికారి జి చంద్రప్ప, వెంకటరమణ.

**మండల కమిటీ సభ్యులు వీరే :** సత్యనారాయణ ( కురిజల ), వెంకటరమణ, గోవిందు, రాము, లక్ష్మీనారాయణ, మనోహర్, రెడ్డప్ప, గంగప్ప, నరసింహులు, నాగరాజా. ఈ విధంగా మండల కమిటీని కార్యవర్గాన్ని విస్తరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి శివశంకర్ రామసముద్రం, భాస్కర, మాణిక్యాల శేషాద్రి, నరసింహులు, అరికెల రామానుజులు, ఆదర్శ పాఠశాల చైర్మన్ బాలాజీ, పవన్ కుమార్, దళిత నాయకులు జయరాజ్, అంబరీష్, నరసింహులు, వీరభద్రప్ప, తబలా వెంకటరమణ, చంద్రప్ప, హరి, దివ్యాంగుల అధ్యక్షుడు సోము, దిన్నిపల్లి వెంకటరమణ, దొడ్డిపల్లి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు క్యాంపు కార్యాలయం ప్రారంభం

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయల్ జర్నలిజం (కడప )ఆగస్టు 16 : జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు క్యాంపు కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఆఫీస్ వెనుక వైపున వున్న భవంతిలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ. బస్సుల ఫిట్ మెంట్ ప్రొసీజర్ ప్రకారం. కాలం చెల్లిన బస్సుల సర్వీసులను నిలిపివేసి. ఆ స్థానంలో కొత్త బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాబోయే కాలంలో ఏపీఎస్ఆర్టీసీని ప్రక్షాళన చేసి. ప్రయాణికులకు నాణ్యమైన సేవల అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర రవాణా వ్యవస్థ ద్వారా మరిన్ని ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని కూడా అతి త్వరలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీన జరుగు ముఖ్యమంత్రి రివ్యూ మీటింగ్ లో రవాణా



శాఖకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో వేద పండితులు పూజ నిర్వహించారు. అనంతరం పూజారులు మంత్రికి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఆర్.ఎం గోపాల్ రెడ్డి, ఆర్టీసీ సిబ్బంది, ఇతర అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంచాలమ్మ గుడిని సందర్శించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





రాయల్ జర్నలిజం (సంబేపల్లి,) ఆగస్టు 16:-రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం సంబేపల్లి మండలం, నారాయణరెడ్డిపల్లె లోని మంచాలమ్మ గుడిని సందర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు గ్రామ పెద్దలు, ప్రజలు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మంత్రి భక్తిశ్రద్ధలతో ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ మండపం అర్చకులు వేదాశ్వీర్వచనం చేసి మంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కడప వార్త రమణయ్య రంగస్వామి , మట్లి దేరంగుల సుబ్బన్న, ఆంజనేయులు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# వరలక్ష్మీ వ్రతం ఎంతో మంగళకరమైంది

- శ్రీ ఉమా మహేశ్వర ఆలయం లో వైభవంగా వరలక్ష్మి వ్రతం పూజలు
- వరలక్ష్మీ వ్రతం పూజలో పాల్గొని మొక్కులు తీర్చుకున్న భక్తులు



రాయల్ జర్నలిజం (రాయచోటి) ఆగస్టు 16 : రాయచోటి పట్టణం శివాలయం చెక్ పోస్ట్ నందు వెలిసిన శ్రీ ఉమా మహేశ్వర ఆలయంలో ప్రధాన అర్చకులు నటరాజ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం పూజలు జరిగాయి. వరలక్ష్మి వ్రతం రోజు పురస్కరించుకొని ఆలయంలో ఉదయం నుంటే అమ్మవారికి ప్రత్యేక అలంకరణ కావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం అమ్మవారికి స్త్రీలు భక్తితో వరలక్ష్మీ వ్రతం పూజలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. వచ్చిన భక్తులు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ నిర్వాహకులు అరమటి శివగంగి రెడ్డి అన్ని రకాల వసీదులు కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారిని భక్తితో వేడుకుంటే వరాలందించే తల్లి వరలక్ష్మీ దేవినన్నారు. ఈ వ్రతాన్నిఆచరించడానికి ఏ నిష్ఠలు, నియమాలు, మడులు అవసరం లేదాని నిశ్చలమైన భక్తి, ఏకాగ్రచిత్తంను పాటించాలన్నారు. వరలక్ష్మీవ్రతం ఎంతో మంగళకరమైందను ఈ వ్రతాన్ని ఆచరించడం వల్ల లక్ష్మీదేవి కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్దించడమే కాకుండా సకల శుభాలుకలుగుతాయనేది భక్తుల యొక్క ప్రగాఢ నమ్మకం అన్నారు. స్త్రీలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం చాలా మంచిదన్నారు. లక్ష్మీదేవి సంపదలనిచ్చే తల్లి అని, సంపదలంటే కేవలం ధనం మాత్రమేకాదు. ధాన్య సంపద, పశు సంపద, గుణ సంపద, జ్ఞాన సంపద మొదలైనవి ఎన్నో ఉన్నాయాన్నారు. 'వర' అంటే శ్రేష్ఠమైన అనే అర్థం కూడా ఉంటుందని వారు వివరించారు.

# పాలిటెక్నిక్ కళాశాలలో ఐఓటి, పిఎల్‌సి సర్టిఫికేట్ కోర్సులు



రాయల్ జర్నలిజం,(రాయచోటి,) ఆగస్టు 16: రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సెప్టెంబర్ మొదటి వారం నుంచి నూతన సర్టిఫికెట్ కోర్సులు ఐ ఓ టి (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్), పి ఎల్ సి (ప్రోగ్రామబుల్ లాజికల్ కంట్రోల్ ) ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులలో చేరేందుకు ఐటిఐ, ఇంటర్మీడియట్, డిప్లమా, డిగ్రీ, బీటెక్ చదివిన విద్యార్థిని విద్యార్థులు అర్హులన్నారు. సర్టిఫికెట్ కోర్సు కాలవ్యవధి 45 రోజులు అని తెలిపారు. ఈ కోర్సులను రాయచోటి పాలిటెక్నిక్ కళాశాలలో ఏపీ స్టేట్ టెక్నికల్ బోర్డు వారి ఆధ్వర్యంలో నిర్వహించబడతాయన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఏపీ స్టేట్ టెక్నికల్ రోడ్డు వారి నుంచి సర్టిఫికెట్ అందించబడుతుందన్నారు. ఈ సర్టిఫికెట్ కోర్సు ఫీజు రూ. 1500 గా నిర్ణయించబడిందన్నారు. పైన తెలిపిన కోర్సు లపై మరిన్ని వివరాల కోసం బుజ్జి బాబు (8985126520), లక్ష్మీనారాయణ (7995279315) లను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

# ఎస్సీ ఎస్టీ కేసు బాధితునికి న్యాయం చేయాలి

- చార్జిసీటు వేయని డిఎస్పి పై చర్యలు తీసుకోవాలి
- దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్

రాయల్ జర్నలిజం (రాయచోటి )ఆగస్టు 16 : నమోదైన ఎస్సీ ఎస్టీ కేసు నందు చార్జి సీటు వేసి బాధితునికి న్యాయం చేయాలని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ, గాలివీడు మండలం, ఆరవీడు గ్రామం, చిన్న మాల పల్లెకు చెందిన నగిరి మడుగు అప్పల్ల అనే దళితునిపై, అదే గ్రామానికి చెందిన బలిజ కులానికి చెందిన పూల ఆంజనేయులు, పూల అంజనమ్మ అనే భార్యాభర్తలు ఇరువురు, దళితుడైన అప్పల్ల పై, గొర్రెల మందను తో లమన్నందుకు, ఎదురు ప్రశ్నించి మాట్లాడాదని కారణం చూపి2023 సెప్టెంబర్ 10వ తేదీన విచక్షణారహితంగా దాడి చేసి, రాతి స్తంభానికి కట్టేసి తీవ్రంగా కొట్టి, గాయపరచడం జరిగిందని తెలిపారు. అనంతరం అప్పల్ల ఇచ్చిన ఫిర్యాదు పైన గాలివీడు పోలీసులు కేసు నమోదు చేయకుండా 2023 సెప్టెంబర్13 వ తారీకు వరకు కాలయాపన చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం దళిత ప్రజాసంఘాల జోక్యం చేసుకోవడంతో, నామమాత్రపు సెక్షన్లతో కేసు నమోదు చేసినప్పటికీ విచారణ జాప్యం చేస్తూ, దళితునికి అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ కేసు నందు విచారణ అధికారిగా రాయచోటి డిఎస్పి ని నియమించారనీ, ఆయన మూడు నెలలు లోపల విచారణ పూర్తి చేసి, చార్జి సీటు వేయాల్సి ఉండగా పది నెలలు కావస్తున్నా, చార్జి సీటు వేయకపోవడం దుర్మార్గమని అన్నారు. డీఎస్పీ కూడా దళితుల పట్ల వివక్ష పాటిస్తున్నారని



అర్థమవుతున్నదని తెలిపారు. దళితుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డిఎస్పి పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసు విచారణ పది నెలలుగా కొనసాగుతుండడంతో, నిందితులు ఫిర్యాదుదారులను బెదిరించడం, సాక్షులను ప్రలోభ పెట్టడం వంటి దురాగతాలకు పాల్పడుతున్నాడని తెలిపారు. అందువలన తక్షణం చార్జి సీటు ఫైల్ చేసి నిందితుని అదుపులోకి తీసుకొని రిమాండ్ చేయాలని కోరారు. నిందితుని నుండి, వారి బంధువుల నుండి ఫిర్యాదుదారునికి ,ఫిర్యాదు దారిని కుటుంబానికి, సాక్షులకు రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో బాధితుల పక్షాన దళిత హక్కుల పోరాట సమితి డి హెచ్ పి ఎస్ ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నాయకులు వండాడి రెడ్డి సుధాకర్, కిరణ్ లతోపాటు బాధితుడు నగిరి మడుగు అప్పల్ల పాల్గొన్నారు

# మీ నేస్తం ఆధ్వర్యంలో రక్తదానం

రాయల్ జర్నలిజం (రాయచోటి )ఆగస్టు 16 : అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం లో ప్రసాద్ హాస్పిటల్ రుక్సన్న 20 సం గర్భాని స్త్రీ హాస్పిటల్ చేరారు అకస్మాత్తుగా రక్తం అవసరమని డాక్టర్లు సూచించడంతో వెంటనే రాయచోటి మీ నేస్తం సేవా సంస్థ వ్యవస్థాపకుడు భూపతి యాదవ్ ను ఆమె బంధువులు సంప్రదించడంతో వెంటనే పలేని మనూర్షర్ ను పిలిపించి %దీ%ం రక్తం అందజేశారు దీంతో ఆమెకు ప్రాణాపాయం తప్పినట్లు వ్యవస్థాపకుడు భూపతి యాదవ్ తెలిపారు తాము రక్తం అవసరమైన వారికి అన్నివేళలా ముందుండి తమ సంస్థ ద్వారా వీలైనంతవరకు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు రక్తదానం ప్రాణదానం తో సమానం అని యువకులు రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణదానం చేసినట్లు అవుతుందని ఈ విషయం గమనించి యువకులు రక్తదానం చేయాలని ఆయన సూచించారు.

# మహిళా సంఘం సభ్యురాలు మరణిస్తే.. రుణాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుంది..



హైదరాబాద్ : మహిళా సంఘం సభ్యురాలు మరణిస్తే ఆమె పేరున ఉన్న రుణాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా– శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ములుగు జిల్లా ఏర్పడిన నాటి నుంచి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి పథంలో తీసుకెళ్ళటకు అన్ని ప్రాణాళికలు రూపొందించామన్నారు. జిల్లాలో నూతన కలెక్టరేట్ భవననిర్మాణాలు, సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, వైద్య కళాశాల ఏర్పాటుకు కృషి చేసామని తెలిపారు. రవాణా సౌకర్యం లేని మారుమూల గ్రామాలలోని ఆదివాసి గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు రాష్ట్రంలోనే తొలిసారిగా రెండు కంటైనర్ హాస్పిటల్స్ ఏర్పాటు చేసామన్నారు. సమ్మక్క– సారలమ్మ మేడారం జాతరకు గతంలో ఎన్నడు లేని విధంగా 110 కోట్లు వెచ్చించి ఒక కోటి 50 లక్షల మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా జాతర నిర్వహించామని తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్మిలను చేయాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని పేర్కొన్నారు. పైసా ఖర్చు లేకుండా మహిళలు ఆర్టీసి బస్సుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించామన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి పేదలకు మెరుగైన వైద్యసేవాలు అందిస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధుల నిర్మూలనకు 15 రోజులకు ఒకసారి ఇంటింటికి జ్వరం సర్వేలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సమ్మక్క – సారాలమ్మ గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం కోసం 337 ఎకరాలు భూమిని కేటాయించడం జరిగింది. త్వరలో తరగతులు ప్రారంభం కానున్నాయనిత తెలిపారు. ప్రజా పాలన ద్వారా ప్రజల నుండి అభయ హస్తం ఆరు గ్యారెంటిలకు దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. గృహజ్యోతి, మహాలక్షి పథకాలు రాని దరఖాస్తుదారుల డేటా ప్రాజాపాలన మండల సేవా కేంద్రాల ద్వారా సరిచేస్తున్నామని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. మహిళలు పారిశ్రామికవేత్తలు ఎదగాలని ఉద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి కాంటీన్స్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు కలిపిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు 2 లక్షల వరకు రుణబీమా, పది లక్షల వరకు ఇందిరా జీవిత బీమా పథకం ప్రవేశ పెట్టాలన్నారు. మహిళా సంఘం సభ్యురాలు మరణిస్తే ఆమె పేరున ఉన్న రుణాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు.

# ప్రొ.కోదండరామ్ కు కీలక పదవి - ఢిల్లీ తాజా నిర్ణయం..!

హైదరాబాద్ :ఎట్టకేలకు ప్రొఫెసర్ కోదండరామ్ నిరీక్షణ ఫలించింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్, అమీర్ అలీఖాన్‌లు శాసనమండలిలో అడుగుపెట్టారు. సుప్రీంకోర్టు తాజా నిర్ణయంతో వీరిద్దరికీ లైన్ క్లియర్ అయింది. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వీరితో ప్రమాణం చేయించారు. ఎమ్మెల్సీగా నియామకం పూర్తి కావటంతో ఇప్పుడు కోదండరామ్ కు కాంగ్రెస్ నాయకత్వం మరో బంపరాఫర్ ఇచ్చినట్లు సమాచారం. ఒకటి రెండు రోజుల్లోనే దీని పైన అధికారిక నిర్ణయం జరగనుంది.

**ఎమ్మెల్సీగా ప్రమాణం**

తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరామ్ ఎట్టకేలకు శాసనమండలి సభ్యుడయ్యారు. గవర్నర్ కోటాలో కోదండరామ్, అమీర్ ఆలీఖాన్ లతో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. గవర్నర్ కోటాలో ఈ ఇద్దరు ఎమ్మెల్సీలుగా బాధ్యతలను చేపట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జేఏసీ ఛైర్మన్ గా కీలక పాత్ర పోషించారు. కేసీఆర్ తో కలిసి ఉద్యమంలో కొనసాగారు. పలు నిరసన కార్యక్రమాల ద్వారా ఉద్యమ వేడిని పెంచారు. ఇక, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత కీలక

# పేదవాడి ఆకలి తీర్చేందుకై అన్నా క్యాంటీన్ ప్రారంభం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) ఆగస్టు 16 : పేదవాడి ఆకలి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మ అన్నారు. శు



క్రవారం పట్టణంలోని వ్యవసాయ కళాశాల రోడ్డులో అన్నా క్యాంటిన్ పునః ప్రారంభం చేయడం జరిగింది. జిల్లా కలక్టర్ వెంకట మురళి, ఎంపి కృష్ణ ప్రసాద్ మరియు శాసనసభ్యులు వేగేశన నరెంద్రవర్మలు రిబ్బన్ కట్ చేసి అన్న క్యాంటిన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరెంద్రవర్మ మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నిరుపేదలు, నిత్యం తమ విధుల్లో తమ జీవనాన్ని సాగించుకునే వారికి అన్నా క్యాంటిన్ ఒక వరం అని తెలిపారు. గతంలో ఎందరికో ఆకలి తీర్చిన అన్న క్యాంటిన్ ను వైసిపి ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించి వాటిని మూసివేసిందని తెలిపారు. అధికారం లోకి వచ్చిన వెంటనే



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు తిరిగి అన్న క్యాంటిన్ మరియు డొక్కా సీతమ్మ క్యాంటిన్ లను ప్రారంభించారని తెలిపారు. కేవలం 5 రూపాయలకే ఎంతో రుచికరమైన భిజనాన్ని అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్ కోసం వైఎస్ భారతి సంచలన నిర్ణయం ?



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిస్థితి దారుణంగా తయారైందని చెప్పవచ్చు. మొన్నటి ఎన్నికల్లో... వైసిపి పార్టీ అత్యంత దారుణంగా ఓటమి పాలు కావడంతో జగన్మోహన్ రెడ్డి డీలా పడిపోయారు. ఏం చేయలేని పరిస్థితి ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ముందు ఉంది. కేవలం 11 స్థానాలే అసెంబ్లీ సీట్లు గెలవడం... అటు పార్లమెంటులో కూడా పెద్దగా ప్రభావం చూపించలేక వైసీపీ.. చాలా కష్టాలను ఎదుర్కొంటోంది. అయితే ఇలాంటి నేపథ్యంలోనే వైయస్ జగన్మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నాడని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం వైసీపీ తరఫున.. బలంగా మాట్లాడే మహిళ నేత లేరు. జగన్మోహన్ రెడ్డి చెల్లెమ్మ వైయస్ షర్మిల ఆయనను వ్యతిరేకించి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అటు వైయస్ విజయమ్మ కూడా జగన్ వద్దకు వచ్చే పరిస్థితి లేదని వార్తలు వస్తున్నాయి. జగన్ వద్దకు వస్తే షర్మిలకు కోపం... షర్మిల దగ్గరికి వెళ్తే కొడుకుకు కోపం అన్నట్లుగా వైఎస్ విజయమ్మ పరిస్థితి నెలకొంది. ఇలాంటి నేపథ్యంలో మరో బలమైన మహిళ నేతను వైసిపి పార్టీ తరఫున తయారు చేయాలని జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారట. ఇందులో భాగంగానే తన సతీమణి వైయస్ భారతిని రంగంలోకి దించేందుకు.. జగన్మోహన్ రెడ్డి రెడీ అవుతున్నట్టు వార్తలు వస్తున్నాయి. మరో నెల రోజుల్లోనే వైయస్ భారతి రాజకీయాల్లోకి వచ్చేలా ప్రకటన చేయబోతున్నారట. వైయస్ భారతిని ప్రత్యక్ష రాజకీయ నాయకురాలుగా పరిచయం చేసి... ఆమెతో పార్టీని జగన్ నడిపించనున్నారట. మహిళ నేత ఉంటే కచ్చితంగా ప్రభుత్వం పైన గట్టిగా మాట్లాడవచ్చని జగన్మోహన్ రెడ్డి భావిస్తున్నారట. అలాగే వచ్చే అసెంబ్లీ ఎన్నికల సమయం వరకు భారతిని ఎమ్మెల్యే అభ్యర్థిగా కూడా ఇంట్రడ్యూస్ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారట. మహిళ చేత టిడిపి ప్రభుత్వాన్ని దెబ్బకొట్టేందుకు సిద్ధమవుతున్నారట. మరి వైఎస్ భారతి తో జగన్ మోహన్ రెడ్డి తీసుకునే తదుపరి స్టెప్ ఏ మేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# రామసముద్రంలో మాజీ ప్రధాని అటల్ బిహారివాజ్ పేయి వర్ధంతి వేడుకలు

(రామసముద్రం) ఆగస్టు 16 రాయల్ జర్నలిజం: మండలం కేంద్రంలో భారత్ మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారి వాజపేయి గారి వర్ధంతి వేడుకలు రామసముద్రం బీజేపీ ఆధ్వర్యంలోవాజ్ పాయ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ఇంజం ఆనంద్ నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు బిజెపి కృష్ణమూర్తి, యువమోర్చ నెల్లూరు జిల్లా ఇంచార్జి శ్రీనివాస మోదీ, మండల జనరల్ సెక్రటరీ శేఖర్, యువమోర్చ సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా యువ మోర్చా కార్యదర్శి వీరకుమార్, వెంకటేష్, శీన, నవీన్, కృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.



# అమరావతికి దలైలామా సాయం.. నిజమేనా ..!



అమరావతి : ఏపీ కలల రాజధాని అమరావతి నిర్మాణం.. మళ్లీ పట్టాలెక్కుతోంది. దీనిని వడివడిగా పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు తన ప్రయత్నాలు ముమ్మరం చేసినట్టు తెలుస్తోంది. ఇప్పటికే కేంద్రం నుంచి ఏదో ఒక రూపంలో నిధులు సమకూర్చుకునే ప్రయత్నాలు సక్సెస్ అయ్యాయి. త్వరలోనే రూ. 15 వేల కోట్ల ను అప్పు రూపంలో కేంద్రం ఇప్పించేందుకు రెడీ అయింది. మరోవైపు.. రాష్ట్ర ప్రభుత్వమే.. సొంతగా మరిన్ని నిధులు సమకూర్చుకునేందుకు ప్రణాళికలు రెడీ చేసుకుంది. వీటిలో విరాళాల రూపంలో 10 వేల కోట్ల వరకురాబట్టాలని నిర్ణయించింది. గతంలో అమరావతి ఇటుకలు పేరుతో ఒక వినూత్న కార్యక్రమాన్ని అమలు చేసిన విషయం తెలిసిందే. ఆన్‌లైన్‌లో అమరావతి నిర్మా ణం కోసం.. ఇటుకలకు విరాళాలు ఇచ్చే కార్యక్రమాన్ని 2017–19 మధ్య కాలంలో జోరుగా సాగించారు. దీనికి ప్రత్యేకంగా అకౌంటు ఏర్పాటు చేసి ఇటుకకు రూ. 10 చొప్పున విరాళాల రూపంలో సేకరించారు. దీనికి భారీగానే స్పందన వచ్చింది. దేశవిదేశాల్లోని ఏపీ ప్రజలు.. ఇటుకలకు లక్షల రూపాయల్లో విరాళాలు ఇచ్చారు. ఇప్పుడు మరోసారి ఇటుకల విరాళాలను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి.. చంద్రబాబు పాత ప్రణాళికలను కొత్తగా అమలు చేసేందుకు రెడీ అయ్యారు. దీనివల్ల కొంత మేరకు నగదు సమకూరనుంది. ఇదిలావుంటే.. ప్రపంచ బ్యాంకు నుంచి రూ. 15 వేల కోట్లను అప్పుగా పుచ్చుకునేందుకు కూడా సిద్ధంగా ఉన్నారు. ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు ఇప్పటికే ఇక్కడ పర్యటించి వెళ్లారు. ఇవన్నీ.. ఇలా ఉంటే.. తనకు పరిచయం ఉన్న బౌద్ధమత గురువు.. దలైలామా ద్వారా కూడా అమరావతి నిర్మాణానికి అంతర్జాతీయంగా విరాళాలు సేకరించనున్నట్టు తెలుస్తోంది. రామచంద్రచౌదరి అనే స్కాలర్ ఒకరు.. తాజాగా ఈ విషయాన్ని వెల్లడించారు. చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలకు బౌద్ధులు కూడా అందివస్తున్నట్టు తెలిపారు. బౌద్ధారామంగా విలసిల్లిన అమరావతిని అభివృద్ధి చేసేందుకు.. దలైలామా నేతృత్వంలో విరాళాలు సేకరిస్తే.. బాగుంటుందని, ఆ దిశగా చంద్రబాబు ప్రయత్నాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. అయితే.. దీనిపై ఇంకా అధికార ప్రకటన ఏమీ రాలేదు. కానీ.. ఇది నిజమేనని అనిపిస్తోంది. ఎందుకంటే.. గతంలో దలైలామా.. 2006–7 మధ్య అమరావతిలో బౌద్ధ కార్యక్రమాన్నినిర్వహించారు. సో.. ఆయనకు ఇక్కడి సంగతులు తెలుసు. పైగా బౌద్ధులకు అమరావతి అత్యంత పవిత్ర ప్రాంతంగా కూడా ఉంది. ఈ నేపథ్యంలో రామచంద్రచౌదరి చెప్పిన మాటల్లో వాస్తవం లేకపోలేదు. ఆయన చెబుతున్నట్టు రూ. 5 లక్షల కోట్ల వరకు దలైలామా ద్వారా నిధులు సమకూరనున్నాయని అంటున్నారు. పోనీ.. అంత కాకపోయినా.. 50 వేల కోట్లయినా.. సమకూరితే.. అమరావతి పరుగులుపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది.

# మహిళ అదృశ్యంపై కేసు నమోదు

(రామసముద్రం)ఆగస్ట్ 16 రాయల్ జర్నలిజం:మండలంలోని ఊలపాడు పంచాయతీ ఊలపాడు గ్రామానికి చెందిన బాబాజాన్ భార్య నౌజియా మహిళఅదృశ్యం పై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. వివరాలు ఊలపాడు గ్రామానికి చెందిన నౌజియా గురువారం ఒక ప్రయివేట్ బస్సులో కర్ణాటక రాష్ట్రం ముళబాగల్ బంధువులు ఇంటికి వెళ్లారు కుటుంబసభ్యులు పోన్ చేయగా పోన్ స్విచ్ ఆఫ్ అయ్యింది. రాత్రియినా ఆమె ఆచూకీ తెలియక పోవడంతో బంధువులు పోలీస్ స్టేషన్ వెళ్లి పిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

# మంత్రి రాంప్రసాద్ రెడ్డి చేతులు మీదుగా అవార్డు అందుకున్న ఎస్సై చంద్రశేఖర్



(రామసముద్రం)ఆగస్ట్ 16 రాయల్ జర్నలిజం: పోలీస్ శాఖలో ఉత్తమసే వలందించిన ఎస్సై చంద్రశేఖర్ కు ఉత్తమ అవార్డు అందుకున్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా రాయచోటి ఫెరెడ్ గ్రౌండ్ లో రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డి కలెక్టర్ శ్రీధర్ చామకోరి ఎస్పీవిద్యాసగర్ నాయుడు చేతులు మీదుగా ఉత్తమఅవార్డు తో పాటు ప్రశంసా పత్రాన్ని ఎస్సై అందుకున్నారు. తన సహచర పోలీస్ సిబ్బంది మండలప్రజలు ఎస్సై చంద్రశేఖర్ ను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# 40 శాతం పెంపు.. అయినా భారత్‌కు మేలే!




న్యూఢిల్లీ : ప్రపంచంలో యూఎస్, చైనా తర్వాత మూడో అతిపెద్ద చమురు వినియోగ దేశంగా ఉన్న భారత్ జులైలో రష్యా నుంచి 2.8 బిలియన్ డాలర్ల(రూ. 23.5 వేలకోట్లు) క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుంది. చైనా తర్వాత రష్యా నుంచి అధికంగా చమురు దిగుమతి చేసుకున్న దేశాల్లో ఇండియా రెండో స్థానంలో నిలిచింది. ఫిబ్రవరి 2022లో ఉక్రెయిన్–రష్యాల మధ్య నెలకొన్న భౌగోళిక అనిశ్చితుల వల్ల యూరప్ దేశాలు రష్యా క్రూడ్ దిగుమతిపై ఆంక్షలు విధించాయి. దాంతో రష్యా చమురు ధరను తగ్గించడం తోపాటు రూపాయిలో ట్రేడ్ చేసుకునేందుకు వీలుకల్పించింది. ఇతర దేశాల నుంచి పోలిస్తే రష్యా చమురు దిగుమతి భారత్‌కు కలిసివచ్చింది. చైనా కూడా రష్యా చమురు వాడకాన్ని పెంచింది. ఈ పరిణామాల వల్ల ప్రస్తుతం భారత్‌కు అతిపెద్ద చమురు సరఫరాదారుగా రష్యా ఉద్భవించింది. ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముందు భారత్‌కు చమురు దిగుమతిలో రష్యా వాటా 1 శాతం కంటే తక్కువే ఉండేది. క్రమంగా అది పెరుగుతూ దాదాపు 40 శాతం వాటాకు చేరింది. రష్యా క్రూడ్ ఎగుమతుల్లో 47 శాతం చైనా కొనుగోలు చేయగా, భారత్ (37 శాతం), యురోపియన్ యూనియన్ (7 శాతం), టర్కీ (6 శాతం) తర్వాతి స్థానాల్లో ఉన్నాయని సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ (సీఆర్ఈఏ) ఒక నివేదికలో తెలిపింది. చమురుతోపాటు బొగ్గును కూడా అధికంగానే రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు సీఆర్ఈఏ తెలిపింది. చైనా సైతం రష్యా బొగ్గును భారీగానే వాడుతో ంది. డిసెంబర్ 5, 2022 నుంచి జులై 2024 చివరి వరకు రష్యా మొత్తం బొగ్గు ఎగుమతుల్లో 45 శాతం చైనా కొనుగోలు చేసింది. ఆ తర్వాత భారతదేశం (18 శాతం), టర్కీ (10 శాతం), దక్షిణ కొరియా (10 శాతం), తైవాన్ (5 శాతం) కొనుగోలు చేశాయి.

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

***కిటకిటలాడిన ఆలయాలు: పిండి వంటలతో వరలక్ష్మిని ఇళ్లల్లో కొలువు తీర్చి ప్రత్యేక పూజలు***

(రామసముద్రం)ఆగష్టు 16 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండలం లో వైభవంగా వరలక్ష్మి వ్రతం వేడుకలు జరిగాయి. ఉదయాన్నే మహిళ లు ఇంటి ఆవరణలో పసుపు నీళు చల్లి ఇంటి ముఖ ద్వారాన్ని పచ్చని తోరణాలు కట్టి అమ్మవారిని ప్రత్యేక పుష్పలతో అలంకరణతో పట్టువస్త్రాలు బంగారం. ధనం. పలు రకాల పండ్లు. పిండి వంటలు సమర్పించారు వ్రతం గురించి పూజ విధానం గురించి వివరించిన అర్చకులు దేవతలు రాక్షసులు అమృతం కోరిక క్షీరసాగరాన్ని మదిస్తే అందులో నుండి క్షీర సాగరకన్యగా ఆవిర్భావించింది శ్రీ మహా లక్ష్మి ఈమె ఆనంద రూపిణి అయినప్పటికీ అష్ట లక్ష్మి స్వరూప ప్రధానంగా అష్ట రూపాలలో మనలను అనుగ్రహిస్తుంది ఇవి ధనాన్ని అనుగ్రహి స్తుంది ఇవి ధనాన్ని ప్రసాదించే ధనలక్ష్మి, విద్యాలను ప్రసాదించే విద్యాలక్షి..దాన్యాలను అందించే ధనలక్ష్మి, మానసిక స్థైర్యాన్ని అనుగ్రహించే ధైర్య లక్ష్మి, విజయాలనిచ్చే విజయ లక్ష్మి, సంతాన భాగ్యానించే సంతానలక్ష్మి, పరాక్రమాన్ని ప్రసాదించే వీరలక్ష్మి, వైభవాలను అందించే గజ లక్ష్మి ఇలా అష్ట రూపాలలో ఆవిర్భవించి మానవుల మనుగడకు కావలసిన ముఖ్యమైన సంపదలను అనుగ్రహిస్తుంది. వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించిన వారికి లక్ష్మికటాక్షం లభిస్తుందని అర్చకులు స్వామితెలిపారు.



# నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికల నగారా - కలిసొచ్చేదెవరికి..!

అమరావతి : మరో ఎన్నికల నగరాకు సర్వం సిద్దం అయింది. జమ్ము కాశ్మీర్ తో సహా నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తు పూర్తి చేసింది. ఈ మధ్నాహ్నం ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనుంది. జమ్ములో తిరిగి రాష్ట్ర హెూదా పునరుద్దరణలో భాగంగా ఆ రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు నజరగనున్నాయి. ఇప్పటికే నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికల నిర్వహణ పైన ఎన్నికల సంఘం క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసింది. ఈ ఎన్నికలు ప్రధాని మోదీ, ప్రతిపక్ష నేత రాహుల్ సమర్ధతకు పరీక్షగా మారనున్నాయి.

ఎన్నికల షెడ్యూల్: పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాల తరువాత జాతీయ స్థాయిలో రాజకీయ సమీకరణాలు ఆసక్తి కరంగా మారాయి. ఇప్పుడు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సమాయత్తం అయింది. సెప్టెంబర్, అక్టోబర్ లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేలా కార్యాచరణ సిద్దం చేసినట్లు తెలుస్తోంది. జమ్ము కాశ్మీర్ లో ఎన్నికల నిర్వహణ పైన ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఫోకస్ చేసింది. ఇతర రాష్ట్రాలతో కలిసి జమ్ము కాశ్మీర్ లో ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినా నిర్వహణలో మాత్రం ప్రత్యేక చర్యలు తీసుకోనుంది.


# గన్నవరం టు ముంబాయి, ఢిల్లీకి కొత్త సర్వీసులు - షెడ్యూల్..!

అమరావతి : గన్నవరం నుంచి కొత్త సర్వీసులు అందుబాటులోకి వస్తున్నాయి. దేశ ఆర్థిక రాజధాని ముంబాయికి రెగ్యులర్ ఫ్లైట్ ను ఇండిగో సంస్థ ప్రారంభించింది. ఈ సర్వీసు ప్రతీ రోజూ సాయంత్రం 6.30గంటలకు ముంబై లో బయల్దేరి రాత్రి 8.20 గంటలకు గన్నవరం చేరుకుంటుంది. తిరిగి రాత్రి 9 గంటలకు బయలుదేరి 11 గంటలకు ముంబైకి చేరేలా షెడ్యూల్ ఖరారు చేసారు. అదే విధంగా సెప్టెంబర్ 14 నుంచి న్యూఢిల్లీ నుంచి న్యూ ఢిల్లీ నుంచి గన్నవరం కు ఇండిగో కొత్త సర్వీసును ప్రారంభించనుంది. గన్నవర్ - ముంబై సర్వీసు వలన ముంబై తో పాటుగా గల్ఫ్, యూరప్, ఆఫ్రికా దేశాలకు రాకపోకలు సాగించే ప్రయాణీకులకు సులువుగా కనెక్టివిటీ సదుపాయ ఉంటుందని చెబుతున్నారు. ఇప్పటికే ముంబై- విజయవాడ మధ్య ఏయిర్ ఇండియా సర్వీసు నడుస్తుండగా, ఇప్పుడు ఇండిగో రాకతో మరో సర్వీసు అందుబాటులోకి వచ్చినట్లైంది. సెప్టెంబర్ 14 నుంచి దేశ రాజధాని న్యూ ఢిల్లీ నుంచి విజయవాడకు నూతన సర్వీసు ఇండిగో ప్రారంభిస్తోంది. సుమారు 180 మంది ప్రయాణీకుల సామర్ధ్యం గల ఏయిర్ బస్ ఏ320 విమానం రోజు ఉదయం 8.10 గంటలకు న్యూ ఢిల్లీలో బయల్దేరి 10.40కి విజయవాడ చేరుకుంటుంది.




తిరిగి 11.10 గంటలకు గన్నవరం నుంచి బయల్దేరి మధ్నాహ్నం 1.40కి న్యూ ఢిల్లీ చేరుకోనుంది. ఇప్పటికే ఈ మార్గంలో ఏయిరిండియా రెండు విమాన సర్వీసులు నడుపుతోంది. అయితే, ప్రయాణీకుల రద్దీని పరిగణలోకి తీసుకొని ఇండిగో సంస్థ ఢిల్లీ - గన్నవరం మధ్య సర్వీసు నడిపేందుకు ముందుకు వచ్చింది. ఈ రెండు విమానాలతో గన్నవరం నుంచి ఏయిర్ ట్రాఫిక్ మరింత పెరగనుంది.

# అవినాశ్ కు ఊహించని పరాభవం..!



అమరావతి : వైసీపీ నేత దేవినేని అవినాశ్ కు చేదు అనుభవం ఎదురైంది. అవినాశ్ పైన టీడీపీ కార్యాలయంపై దాడి కేసు నమోదైంది. ఆయన పైన లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. అవినాశ్ తాజాగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి దుబాయ్ వెళ్లేందుకు సిద్దమయ్యారు. విమానాశ్రయ అధికారులు ఏపీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల సూచనతో అవినాశ్ విదేశీ పర్యటనకు విమానాశ్రయ అధికారులు నిరాకరించారు.

**అవినాశ్ పై కేసు :** టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడితో పాటు టీడీపీ నాయకుడు పట్టాభి ఇంటిపై జరిగి దాడి ఘటనల్లో దేవినేని అవినాష్‌పై కేసులు నమోదయ్యాయి. మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులో అవినాష్ నిందితుడిగా ఉన్నారు. మూడేళ్ల క్రితం మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విధ్వంసానికి అవినాష్ ప్రధాన నిందితుడు అనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయనపై కేసులు నమోదు చేశారు. తాజాగా ఆయన దుబాయ్ వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

**దాడుల వెనుక :** 2021 అక్టోబరు 19న టీడీపీ కేంద్ర కార్యాలయంపై వైసీపీ అరాచకమూకలు దాడికి తెగబడ్డాయి. వైసీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామ కృష్ణారెడ్డి, వైసీపీ యువ నాయకుడు దేవినేని అవినాష్‌ల ఆధ్వర్యం లో వారి అనుచరులే ఈ దాడికి పాల్పడినట్లు అప్పట్లో టీడీపీ శ్రేణులు ఆరోపించాయి. వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు పానుగంటి చైతన్య ఆధ్వర్యంలో గుంటూరు నుంచి పెద్దసంఖ్యలో వైసీపీ మద్దతు దారులు దాడికి తెగబడ్డారని ఆరోపణలు వచ్చాయి.

**విచారణ :** ఈ కేసులో పలువురు నేతలు ఇప్పటికే ముందస్తు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా, దేవినేని అవినాశ్ పైన ఈ కేసు నమోదై ఉంది. ఇప్పుడు అవినాశ్ విదేశాలకు వెళ్తున్న సమయంల లుకౌట్ నోటీసుల ద్వారా అడ్డుకున్నారు. అటు చంద్రబాబు ఇంటి పైన దాడి కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ విచారణ ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు ఈ కేసుల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది ఆసక్తి కరంగా మారుతోంది.

# ఆ జిల్లాలో ఎయిమ్స్ వైద్యశాల.. అప్పటి నుంచే పూర్తిస్థాయి వైద్యసేవలు..

హైదరాబాద్ : తెలంగాణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు బీబీనగర్ ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ముస్తాబవుతోంది. బీబీనగర్‌లో ఎయిమ్స్ నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. ఇప్పటికే ఓపీ సేవలు ప్రారంభం కాగా, మరోకొద్ది రోజుల్లో ప్రాణాంతక వ్యాధులతో పాటు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. అంతేగాక వైద్య పరంగా యావత్ తెలంగాణకు ఎయిమ్స్ కేంద్రబిందువుగా నిలవనుంది. రాష్ట్రాల్లోని నిరుపేదలకు పూర్తిస్థాయి వైద్యసేవలందించే లక్ష్యంతో 2003లో 'స్వస్థ సురక్ష యోజన' కింద ఎయిమ్స్ కళాశాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత 2018లో ఎయిమ్స్ రాష్ట్రానికి మంజూరైంది. యాదాద్రి జిల్లా బీబీనగర్?లో అప్పటికే నిమ్స్ ఆసుపత్రి భవనాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ నివేదికలతో కేంద్రం బీబీనగర్‌లో ఎయిమ్స్ ఆస్పత్రితో పాటు మెడికల్ కళాశాలను మంజూరు చేసింది. బీబీనగర్ ఎయిమ్స్‌లో మొత్తం 201ఎకరాల్లో రూ.1365.95కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న విశాలమైన, అత్యాధునిక భవనాలతో 750 పడకల వైద్యశాల ఏర్పాటుకు ముమ్మరంగా సాగుతున్నాయి.

**వేగంగా నిర్మాణ పనులు..**

2023 ఏప్రిల్ 8న ప్రధాని మోదీ రూ.1365.95 కోట్లతో ఎయిమ్స్ నిర్మాణ పనులకు వర్చువల్?గా శంకుస్థాపన చేశారు. ఇప్పటివరకు ఈ ఏడాది జులై దాకా రూ.574.22 కోట్లు ఖర్చు చేసి 70 శాతం నిర్మాణ పనులు పూర్తిచేశారు. మిగిలిన పనులను ఈ ఏడాది డిసెంబరులోపు పూర్తి చేయాలని ప్రణాళికలు రూపొందించుకున్నారు. 2024 డిసెంబరులోగా పూర్తిస్థాయి వైద్యసేవలు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఎయిమ్స్ అధికారులు పనిచేస్తున్నారు.

**ప్రస్తుతం 33 రకాల సేవలు..**

రోగుల తాకిడి పెరుగుతుండడంతో అందుకు అనుగుణంగా అధికారులు వైద్యసేవలు అందుబాటులోకి తెస్తున్నారు. ప్రస్తుతం 33 విభాగాల్లో సేవలు అందుతున్నాయి. బీబీనగర్ ఎయిమ్స్?లో 2020 జూన్ 2న ఓపీ సేవలు ప్రారంభమయ్యాయి.

**411 మంది వైద్య విద్య పూర్తి..**

కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో 2019-20 విద్యాసంవత్సరం నుంచి బీబీనగర్ ఎయిమ్స్ వైద్య విద్య తరగతులు ప్రారంభమయ్యాయి. ఎయిమ్స్‌లో 100 సీట్లతో మెడికల్ కళాశాల, 60సీట్లతో నర్సింగ్ కళాశాల, 30పడకలతో ఆయూష్ బ్లాక్ ఏర్పాటు చేశారు. ఎయిమ్స్ మొదటి బ్యాచ్ (ఎంబీబీఎస్)లో 50 మంది




వైద్య విద్యార్థులు గతేడాది వైద్యవిద్య పూర్తిచేసుకొని ఈ ఏడాది జనవరి నుంచి ఆసుపత్రిలోనే ఇంటర్న్‌షిప్ చేస్తున్నారు. 2019లో ఇక్కడ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశాక ఇప్పటి వరకు నాలుగు బ్యాచులలో 411 మంది విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించారు.

**అందుబాటులోకి రానున్న అత్యాధునిక వైద్య సేవలు..**

బీబీనగర్ ఎయిమ్స్?లో ఇప్పటివరకు ఈ సంజీవిని ద్వారా 93,529 మందికి వైద్య సేవలు అందించింది. 11,730 రోగులు ఇన్ పేషంట్ సేవలు పొందారు. 46,246 మంది రోగులకు ఈ ఆస్పత్రి వైద్యులు వివిధ రకాల సర్జరీలు చేశారు. ఎయిమ్స్ పూర్తయితే.. అత్యాధునిక వైద్యశాలలో 18 స్పెషాలిటీల్లో కార్డియాలజీ, న్యూరాలజీ, ఎండోక్రినాలజిస్ట్, నెఫ్రాలజీ, రేడియాలజీ తదితర విభాగాల్లో నాణ్యమైన వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. ఆస్పత్రిలో ఇంటెన్సివ్ కేర్ యూనిట్, ఎమర్జెన్సీ యూనిట్, 16మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, డయాగ్నస్టిక్ ల్యాబ్, బ్లడ్‌బ్యాంకు, ఫార్మసి, తదితర వసతులు సమకూరనున్నాయి. భవిష్యత్‌లో బీబీనగర్ ఎయిమ్స్ గ్లోబల్ లెవల్ ఇన్‌స్టిట్యూట్‌గా మారనుంది.

**డిసెంబర్‌లోగా పూర్తి**

కేంద్ర వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపుతుండటంతో నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని బీబీనగర్ ఎయిమ్స్ డైరెక్టర్ భాటియా చెబుతున్నారు. దశల వారీగా సేవలు విస్తరిస్తున్నామని, ఈ ఏడాది చివరి నాటికి ఎయిమ్స్ ఆసుపత్రి భవన నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు అన్ని రకాల మెరుగైన వైద్య సేవలందిస్తామని ఆయన తెలిపారు.

# ఎస్‌బిఐ రుణాలు మరింత ప్రియం

న్యూఢిల్లీ : అధిక వడ్డీ రేట్లతో ఇప్పటికే ఒత్తిడిలో ఉన్న రుణగ్రహీతలపై స్టేట్ బ్యాంక్ మరింత భారం వేయనుంది. దేశంలో దిగ్గజ విత్త సంస్థ ఎస్‌బిఐ తాజాగా రుణాలపై వడ్డీ రేట్లను 10 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో వరుసగా మూడో మాసంలోనూ వడ్డీ రేట్లు పెంచినట్లయ్యింది. తాజాగా సవరించిన వడ్డీ రేట్లు ఆగస్టు 15 నుంచి అమలులోకి వచ్చాయి. మూడేళ్ల కాలవ్యవధికి ఎస్‌బిఐ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్ (ఎంసిఎల్‌ఆర్) 9.10 శాతానికి పెరిగింది. ఇంతకుముందు ఇది తొమ్మిది శాతంగా ఉంది. ఎంసిఎల్‌ఆర్ అనేది ఒక బ్యాంకు రుణాలపై వసూలు చేసే కనీస వడ్డీ రేటు. దీని కంటే తక్కువ వడ్డీ రేటుతో బ్యాంకులు రుణాలు ఇవ్వలేవు. ఇక ఓవర్‌నైట్ ఎంసిఎల్‌ఆర్‌ను 8.10 శాతం నుంచి 8.20 శాతానికి చేర్చింది. నెల, మూడు నెలల కాల వ్యవధులకు లెండింగ్ రేటు 8.45 శాతం నుంచి 8.5 శాతానికి చేర్చింది. ఆరు నెలల ఎంసిఎల్‌ఆర్ 8.85 శాతానికి, ఏడాది లెండింగ్ రేటు 8.85 నుంచి 8.95 శాతానికి, రెండేళ్ల




ఎంసిఎల్‌ఆర్ 9.05 శాతానికి, మూడేళ్ల ఎంసిఎల్‌ఆర్ 9.1 శాతానికి పెంచుతూ ఎస్‌బిఐ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బిఐ గత జూన్ నుంచి కొన్ని టెన్యూర్‌లలో 30 బేసిస్ పాయింట్ల (0.30 శాతం) వరకు ఎంసిఎల్‌ఆర్‌ను పెంచింది. తాజాగా సవరించిన వడ్డీ రేట్లతో సిబిల్ స్కోర్ ఆధారంగా గృహ, వాహన, రిటైల్, వ్యక్తిగత రుణాలపై 8.50 శాతం నుంచి 9.65 శాతం వరకు రేట్లను వసూలు చేయనుంది.

# స్వచ్ఛతకు మారుపేరు తిరుమల



అమరావతి : ప్రపంచం నలుమూలల నుంచి శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు మరింత త్వరగా, సంతృప్తికరంగా శ్రీవారి దర్శనం కల్పించేందుకు టీటీడీ ఉద్యోగులు అంకితభావంతో సేవలందించాలని ఈవో జె.శ్యామలరావు అన్నారు. టిటిడి నిర్వహణలోని అన్ని ఆలయాలలో జీయంగార్లు, ఇతర ప్రముఖ ఆగమశాస్త్ర నిపుణుల సలహాల మేరకు నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహిస్తున్నాం అన్నారు. ఈ ఏడాది అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నాం అన్నారు. సామాన్య భక్తులకు దర్శన సమయాన్ని పెంచేందుకుగాను జూలై 22వ తేదీ నుండి ఆఫ్ లైన్‌లో రోజుకు 1000 శ్రీవాణి దర్శనం టికెట్లను మాత్రమే జారీ చేయాలని నిర్ణయించాం అన్నారు. శ్రీవాణి దాతలకు తిరుమల గోకులం విశ్రాంతి భవనంలో 900, మిగిలిన 100 టికెట్లను విమానాశ్రయంలో కరెంట్ బుకింగ్ కౌంటర్‌లో జారీ చేస్తున్నాం అన్నారు. తిరుమలలో ప్రతిరోజు వేలాదిమంది భక్తులకు అందించే అన్నప్రసాదాల రుచిని మరింత పెంచేందుకు నాణ్యమైన బియ్యం, వంటశాలలో అత్యాధునిక యంత్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. అదేవిధంగా తిరుమలలో తాగునీరు, అన్నప్రసాదాలు, ముడిసరుకులను ఎప్పటికప్పుడు పరీక్షించేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆధ్వర్యంలో అత్యాధునిక ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తున్నాం. అదేవిధంగా తిరుమలలో భక్తులకు నాణ్యమైన భోజనం అందించేందుకు హెూటల్స్ వారికి అవసరమైన ట్రైనింగ్ ఇస్తున్నాం అన్నారు. శ్రీవారి భక్తులకు అవసరమైన వసతి, దర్శనం, ఆర్జితసేవ టికెట్లకు సంబంధించి భక్తులను మోసగిస్తున్న అనేక మంది దళారులను ఎప్పటికప్పుడు కనిపెట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాం అన్నారు. ఇటీవల కాలంలో ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఆన్‌లైన్ ద్వారా కొంతమంది మధ్యవర్తులు ఎక్కువసార్లు పొందినట్లు గుర్తించాము. అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. కావున భక్తులు ఇటువంటి దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని కోరుతున్నాం అన్నారు. తిరుమల స్వచ్ఛతకు మారుపేరు. తిరుమలలో పరిశుభ్రతను మెరుగ్గా ఉంచడానికి ఎప్పటికప్పుడు మెరుగైన చర్యలు తీసుకుంటున్నాం అన్నారు.

# ఏసీ తయారీ సంస్థలకు లాభాల పంట

దిల్లీ: ఎయిర్ కండీషనర్ (ఏసీ) తయారీ సంస్థలు ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో ఆదాయపరంగా రెండంకెల వృద్ధి నమోదు చేశాయి. వీటిలో చాలా వరకు కంపెనీలు రెట్టింపునకు పైగా లాభాలను ఆర్జించాయి. వేసవిలో అధిక వేడి వల్ల, ఏసీలకు విపరీతమైన గిరాకీ ఏర్పడటమే ఇందుకు కారణం. వోల్టాస్, బ్లూస్టార్, వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా, జాన్సన్ హిటాచీ, హేవెల్స్ (లాయిడ్ బ్రాండ్) లాభాదాయాల పరంగా అధిక వృద్ధి నమోదు చేశాయి. రికార్డు స్థాయిలో విక్రయాలు సాగించాయి. టాటా గ్రూప్ సంస్థ వోల్టాస్ రూమ్ ఏసీ విభాగంలో దిగ్గజ కంపెనీగా ఉంది. ఇది ఏకీకృత ప్రాతిపదికన జూన్ త్రైమాసికంలో రూ.335 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే కాల లాభంతో పోలిస్తే ఇది రెట్టింపునకు పైగా అధికం. కార్యకలాపాల ఆదాయం కూడా 46.46% వృద్ధితో రూ.4,921 కోట్లకు చేరింది. ఒక త్రైమాసికంలో 10 లక్షల యూనిట్ల విక్రయాలతో సరికొత్త మైలురాయిని చేరుకుంది. తొలిసారిగా రూ.5,000 కోట్ల మొత్తం ఆదాయ మార్కును అధిగమించింది. బ్లూస్టార్ ఏకీకృత నికర లాభం రెట్టింపునకు పైగా పెరిగి రూ.168.76 కోట్లకు చేరింది. కార్యకలాపాల ఆదాయం 28.72% పెరిగి రూ.2,865.37 కోట్లుగా నమోదైంది. హేవెల్స్ నికర లాభం రూ.67.39 కోట్లుగా నమోదైంది. 2023-24 ఇదే కాలంలో సంస్థ రూ.61.48 కోట్ల



నష్టాన్ని నమోదు చేయడం గమనార్హం. 2017లో హేవెల్స్ కొనుగోలు చేసిన లాయిడ్ వ్యాపార ఆదాయం 47.43% పెరిగి రూ.1,924 కోట్లకు చేరింది. వర్ల్‌పూల్ ఆఫ్ ఇండియా ఏకీకృత నికర లాభం 89.4% పెరిగి రూ.145.3 కోట్లకు చేరింది. కార్యకలాపాల ఆదాయం 22.5% వృద్ధితో రూ.2,496.90 కోట్లకు చేరింది. జాన్సన్ నియంత్రణలోని హిచాచీ ఏసీ కండిషనింగ్ ఇండియా 76 శాతానికి పైగా వృద్ధితో రూ.982.29 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసింది.

# బ్యాంకు ఖాతా లేకున్నా యూపీఐ పేమెంట్స్.. ఎలా వాడాలి?




అమరావతి : డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలక భూమిక పోషిస్తున్న యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ ప్లాట్‌ఫామ్‌పై నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ మరో కొత్త ఫీచర్ పరిచయం చేసింది. బ్యాంక్ ఖాతా లేకున్నా ఒకరి యూపీఐ అకౌంట్‌ను వేరొకరు వాడుకునేలా యూపీఐ సర్కిల్ పేరిట కొత్త ఫీచర్‌ను తీసుకొచ్చింది. డెలిగేట్ పేమెంట్స్‌గా పేర్కొనే ఈ ఫీచర్‌కు సంబంధించి తాజాగా ఓ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇంతకీ ఈ ఫీచర్ ఎలా పనిచేస్తుంది? దీంతో ఏవిధంగా ప్రయోజనం? లావాదేవీలపై ఎలాంటి పరిమితులు ఉన్నాయి? ప్రస్తుతం బ్యాంక్ అకౌంట్ ఉన్నవారు తమ మొబైల్‌లో యూపీఐ సేవలను వాడుకోవచ్చు. ఎవరి యూపీఐని వారే వినియోగించుకోవడానికి వీలుంది. వేరొకరు వాడేందుకు అనుమతి లేదు. కొత్తగా తీసుకొచ్చిన యూపీఐ సర్కిల్‌తో అది సాధ్యం కానుంది. ప్రైమరీ యూపీఐ అకౌంట్‌ను కుటుంబసభ్యులు, పరిచయం ఉన్న వ్యక్తులతో పంచుకునే వెసులుబాటును కల్పిస్తోంది. అంటే ఒకరి బ్యాంక్ అకౌంట్‌ను వేరొకరు వినియోగించి లావాదేవీలు జరపొచ్చన్నమాట.

**ఎలా ఉపయోగం?**

కుటుంబసభ్యుల్లో ఎవరైనా బయటకు వెళ్లినప్పుడు వారి లావాదేవీల కోసం ఈ ఫీచర్‌ను వినియోగించుకోవచ్చు. లేదంటే స్కూల్, కాలేజీకి వెళ్లే పిల్లలకు వారి ఖర్చుల కోసం మీ యూపీఐ ఖాతాను పంచుకోవచ్చు. లేదంటే ఇంటి ఖర్చులను ట్రాక్ చేసేందుకు అందరూ ఒకటే బ్యాంక్ ఖాతాను వినియోగించడానికీ ఈ యూపీఐ ఫీచర్ ఉపయోగపడుతుంది. బ్యాంకు ఖాతా లేనందున ఇప్పటికీ నగదు లావాదేవీలపై ఆధారపడుతున్న వారిని దృష్టిలోపెట్టుకొని ఈ ఫీచర్‌ను తీసుకొచ్చినట్లు ఎన్‌పీసీఐ పేర్కొంది. యూపీఐ యాప్స్, పేమెంట్ సర్వీసు ప్రొవైడర్లు ఈ సేవలను త్వరలోనే అందుబాటులోకి తీసుకురానున్నాయి.

**ఎలా పనిచేస్తుంది? లిమిట్ ఎంత?**

యూపీఐ డెలిగేట్ పేమెంట్ కోసం ప్రైమరీ యూపీఐ హెూల్డర్ ఒక మ్యాండేట్‌ను క్రియేట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకు తన కాంటాక్టులోని నచ్చిన నంబర్‌ను ఎంచుకోవచ్చు. ఒక ప్రైమరీ యూజర్ గరిష్ఠంగా ఐదుగురు సెకండరీ యూజర్లను ఎంచుకోవచ్చు. సెకండరీ యూజర్ మాత్రం ఒక ప్రైమరీ యూజర్ అకౌంట్‌ను మాత్రమే వినియోగించడానికి వీలుంటుంది. ప్రైమరీ యూజర్.. సెకండరీ యూజర్ల చెల్లింపులకు సంబంధించి నగదు, వినియోగంపై పరిమితి విధించొచ్చు. నెలకు గరిష్ఠంగా రూ.15వేలు వరకు వినియోగించుకోవచ్చు. గరిష్ఠంగా రూ.5 వేలు వరకు లావాదేవీలు చేయొచ్చు. సెకండరీ యూజర్ చేసే లావాదేవీలు ప్రైమరీ అకౌంట్ హెూల్డర్ యూపీఐ యాప్, బ్యాంక్ ఖాతాలో కనిపిస్తాయి. చెల్లింపులకు సంబంధించి పూర్తి డెలిగేషన్ ఇస్తే.. సెకండరీ యూజర్ ఎలాంటి అవాంతరాలూ లేకుండా చెల్లింపులు చేయొచ్చు. అదే పాక్షిక డెలిగేషన్ ఇస్తే.. సెకండరీ యూజర్ నుంచి వచ్చే రిక్వెస్ట్‌ను ప్రతిసారీ ప్రైమరీ యూజర్ ఆమోదించాల్సి ఉంటుంది.

# అవాక్కయ్యేలా ఐటీ కంపెనీ శాలరీ హైక్!

అమరావతి :ఫ్రెషర్‌లకు అతి తక్కువ జీతాల ప్యాకేజీలను అందించినందుకు విమర్శలు ఎదుర్కొంటున్న ఐటీ సంస్థ కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ వేతనాల పెంపులోనూ అలాంటి ధోరణినే అవలంభిస్తున్నట్లు తెలుస్తోంది.కొంతమంది ఉద్యోగులకు వార్షిక జీతాల పెంపును అత్యల్పంగా కేవలం 1% మాత్రమే అందించినట్లు నివేదికలు వెల్లడించాయి.ది ఎకనామిక్ టైమ్స్ నివేదిక ప్రకారం.. కాగ్నిజెంట్ టెక్నాలజీ సర్వీసెస్ కంపెనీ నాలుగు నెలల ఆలస్యంగా జీతాల పెంపును ప్రారంభించింది.

జీతాల పెంపు 1% నుంచి 5% వరకు ఉంటుంది. "3 రేటింగ్ ఉన్నవారు 1-3%, 4 రేటింగ్ ఉన్న ఉద్యోగులు 4%, 5 రేటింగ్ పొందిన వారు 4.5% నుంచి 5% వేతన పెంపు అందుకున్నారు" అని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# జగన్ ని రెచ్చగొట్టేందుకే ఆ ఫొటో హైలైట్ చేస్తున్నారా..?



అమరావతి : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ తేనేటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అన్ని పార్టీల నాయకులు హాజరయ్యారు. వైసీపీ మాత్రం దూరంగా ఉంది.ఇక్కడ ఒక ఫొటో హైలైట్ అయింది. మంత్రి నారా లోకేష్, ఏపీసీసీ చీఫ్ షర్మిల ఒకరికొకరు నమస్కారం పెట్టుకున్నారు. ఆ ఫొటోని స్వయంగా నారా లోకేష్ ట్విట్టర్లో పెట్టారు. కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన వివిధ పార్టీల నాయకులను ఆప్యాయంగా పలకరించి వారితో కాసేపు మాట్లాడాను అంటూ ట్వీట్ చేశారు లోకేష్.అంతా బాగానే ఉంది కానీ నారా లోకేష్, షర్మిల ఫొటో మాత్రం కాస్త స్పెషల్ గా ఉంది. వారిద్దరూ కలసి మాట్లాడుకున్న వీడియోని కూడా కొందరు టీడీపీ అభిమానులు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. సొంత అన్న జగన్ పట్టించుకోకపోయినా.. నారా లోకేష్ మాత్రం ఏమ్మా బాగున్నావా అంటూ షర్మిలను ఆప్యాయంగా పలకరించారని కామెంట్లు పెడుతున్నారు. లోకేష్, షర్మిల కలసి ఉన్న వీడియోని పోస్ట్ చేస్తూ జగన్ ని టార్గెట్ చేస్తున్నారు టీడీపీ అభిమానులు.ఏపీలో అధికార పార్టీని ఏమాత్రం విమర్శించకుండా.. పదే పదే ప్రతిపక్ష వైసీపీని టార్గెట్ చేస్తున్నారు షర్మిల. కుటుంబ వివాదాలను రాజకీయాల్లోకి తీసుకొచ్చి మరీ ఆమె తన అన్న జగన్ పై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. మీ జగనే సీఎంగా ఉండి ఉంటే.. అంటూ ఆయన చెబుతున్న మాటలకు టీడీపీ కౌంటర్ ఇవ్వకపోయినా.. షర్మిల మాత్రం కౌంటర్లిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల్లోనూ ఆమె వైసీపీ ఓట్లను చీల్చేందుకు ప్రయత్నించారనే వాదన కూడా ఉంది. ఇప్పుడు లోకేష్ తో ఆమె ఆప్యాయంగా మాట్లాడిన తీరు చూస్తే.. షర్మిల కచ్చితంగా టీడీపీ కోసం పరోక్షంగా పనిచేస్తున్నారనే వాదన బలపడుతుంది. షర్మిల కాంగ్రెస్ కోసం పనిచేసినా, టీడీపీకి వంత పాడినా ఎవరికీ నష్టం లేదు కానీ.. మధ్యలో జగన్ ని టార్గెట్ చేస్తూ పదే పదే సెటైర్లు వేయడం మాత్రం వైసీపీ నాయకులకు ఆశ్చర్యంగా ఉంది.

# వంటనూనెల దిగుమతులు 1.6% తగ్గాయ్



దిల్లీ: భారత వంట నూనెల దిగుమతులు కాస్త తగ్గాయి. అక్టోబరుతో ముగిసే 2023-24 మార్కెటింగ్ సంవత్సరం తొలి తొమ్మిది నెలల్లో 1.6% మేర తగ్గి 119.35 లక్షల టన్నులుగా నమోదయ్యాయి.ఏడాది క్రితం ఇవి 121.22 లక్షల టన్నులుగా ఉన్నాయి. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈఏ) గణాంకాల ప్రకారం.. వంటకు ఉపయోగించని నూనెల దిగుమతులు మాత్రం 1,32,242 టన్నుల నుంచి 1,88,955 టన్నులకు పెరిగాయి. మొత్తం వెజిటబుల్ నూనెల దిగుమతులు(వంటకు ఉపయోగించే, ఉపయోగించని నూనెలు) తొలి తొమ్మిది నెలల్లో 121.24 లక్షల టన్నులుగా నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే సమయంలోని 122.55 లక్షల టన్నులతో పోలిస్తే ఇవి 1 శాతం తక్కువ. 2023-24 నూనెల సంవత్సరం తొలి 9 నెలల్లో (2023 నవంబరు -2024 జులైలో) మనదేశం 15,18,671 టన్నుల మేర శుద్ధి చేసిన నూనెను దిగుమతి చేసుకుంది. క్రితం ఏడాది ఇదే సమయంలోని 16,40,960 టన్నుల దిగుమతితో పోలిస్తే ఇవి 7% తక్కువ. ముడి వంటనూనెల దిగుమతులు సైతం 1,04,81,751 టన్నుల నుంచి 1,04,16,556 టన్నులకు తగ్గాయి. పామాయిల్ దిగుమతులు కూడా 4% తగ్గి 68,45,097 టన్నులకు చేరాయి.ఏ దేశాల నుంచి ఏ దిగుమతి..: ఇండొనేషియా, మలేషియాలు మనకు ఆర్‌బీడీ పామోలిన్, ముడి పామాయిల్(సీపీఓ) సరఫరా చేసే ప్రధాన దేశాలు. ముడి సోయాబీన్ నూనెను అర్జెంటీనా, బ్రెజిల్ నుంచిబీ ముడి పొద్దుతిరుగుడు పువ్వు నూనెను రష్యా, రొమేనియా, ఉక్రెయిన్, అర్జెంటీనా నుంచి తెప్పించుకుంటాం.

# గేట్ బిగింపునకు తొలగని అడ్డంకులు



హొసపేటె : తుంగభద్ర డ్యాంలో కొట్టుకుపోయిన 19వ గేటు స్థానంలో తాత్కాలిక ఎలిమెంటును అమర్చే పనుల్లో అడ్డంకులు తొలగడం లేదు.పలు సాంకేతిక సమస్యలు ఎదురుకావడంతో గురువారం మధ్యాహ్నం నుంచి చేపట్టిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో నిపుణుడు కన్నయ్యనాయుడు, ఇంజినీర్లు నిరాశకు లోనయ్యారు. ఎలిమెంటును అమర్చేందుకు 90, 60 టన్నుల సామర్థ్యం గల రెండు భారీ క్రేన్లను జిందాల్ సంస్థ నుంచి తెప్పించారు. తొలుత ఎలిమెంటును క్రేన్లకు బిగించి గేట్ స్థానంలో అమర్చేందుకు ప్రయత్నించారు. కాని కొట్టుకుపోయిన గేటు తాలూకు ముక్క ఒకటి అడ్డుతగలడంతో ఆ పనులు నిలిపివేశారు. అతి కష్టమ్మీద ఓ కార్మికుడిని కిందకు దింపి, అడ్డుతగిలిన ముక్కను చాలాకష్టంతో బయటకు లాగారు. తర్వాత మరోసారి ఎలిమెంట్‌ను దింపేందుకు యత్నించినా సాధ్యం కాలేదు. సుమారు 13 టన్నుల ఎలిమెంటును ఎత్తేందుకు క్రేన్ల సామర్థ్యం సరిపోలేదని ఓ ఇంజినీరు పేర్కొన్నారు. నిపుణుడు కన్నయ్యనాయుడు మాట్లాడుతూ మొదటి ఎలిమెంట్‌ను అమర్చడమే పెద్ద సవాలు అని, దాన్ని విజయవంతంగా బిగించగలిగితే, మిగిలిన నాలుగింటి పని సులువేనని తెలిపారు. ఈ ప్రక్రియ శుక్రవారానికి వాయిదా వేశామన్నారు.

**ఎలిమెంట్ తరలింపే ఓ సాహసం**

జిందాల్ సంస్థ నుంచి భారీ ఎలిమెంటును డ్యాంపైకి తరలించే ప్రక్రియ సాహసమనే చెప్పాలి. దీన్ని బుధవారం మధ్యాహ్నం అప్పగిస్తామన్న జిందాల్ కంపెనీ.. గురువారం ఉదయం 7 గంటలకు అప్పగించింది. 4 అడుగుల ఎత్తు, 60 అడుగుల వెడల్పు గల ఎలిమెంటును 90 టన్నుల భారాన్ని మోసే 18 చక్రాల భారీ వాహనంలో డ్యాంపైకి తీసుకొచ్చారు. ఈ వాహనాన్ని నడిపేందుకు బెనారస్ నుంచి నిపుణుడైన చోటూయాదవ్ అనే డ్రైవర్‌ను రప్పించారు. హొసపేటె పట్టణ శివారులో ఓ మలుపులో వాహనాన్ని మళ్లించడం పెను సవాలుగా మారింది.

# 50శాతం డిస్కౌంట్.. ఏపీకి బంపర్ ఆఫర్ ఇచ్చిన మోదీ?



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు వినూత్నమైన పథకాలను ప్రవేశ పెడుతోంది. కానీ స్కీమ్స్ పై అవగాహన లేక చాలా మంది ప్రయోజనాలను పొందలేకపోతున్నారు.దేశంలోని మహిళలు, యువతకు ఆర్థిక సాయం అందించి వారిని వ్యాపారవేత్తలుగా మార్చేందుకు కేంద్ర కృషి చేస్తోంది.మనం ఏదైనా బిజినెస్ స్టార్ట్ చేయాలంటే పెట్టుబడి అవసరం. అంత డబ్బు మన దగ్గర ఉండకపోవచ్చు. ఈ కారణంగా అసలు వ్యాపారం చేద్దామనే ఆలోచనే మనం విరమించుకుంటాం. అయితే ఇలాంటి వారికి కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. కేంద్ర ప్రభుత్వం పథకం ద్వారా యువత రూ.50 వేలకు మించి పొందే అవకాశం ఉంది. అవును.. కేంద్రం ప్రధాన మంత్రి షెడ్యూల్డ్ కులలా అభ్యుదయ యోజన(పీఎం అజయ్) పథకాన్ని తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా షెడ్యూల్డ్ కులాలు(ఎస్సీ)లు నిరుద్యోగ యువత, మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ఆర్థిక సాయాన్ని అందిస్తోంది.అయితే ఏపీలోని దళిత నిరుపేదలకు ఈ సందర్భంగా కేంద్రం గుడ్ న్యూస్ చెప్పిందనే అనుకోవచ్చు. ఎలా అంటే మనకి ప్రత్యేకంగా ఈ పథకం కింద రూ.151 కోట్లను మంజూరు చేసింది. స్వయం సమృద్ధి సాధించాలనుకునే మహిళలు, యువత ఈ రుణాలను పొందవచ్చు. రూ.50 వేల నుంచి గరిష్ఠంగా రూ.3లక్షల వరకు రుణాలను అందిస్తోంది. ఇందులో మళ్లీ 50 శాతం రాయితీని కూడా కేంద్రమే భరిస్తోంది.తిరిగి మనం చెల్లించాల్సింది తీసుకున్న దాంట్లో సగం అమౌంట్ మాత్రమే. వీటిని కూడా ఒకేసారి కూడా వాయిదా పద్ధతిలో చెల్లించుకోవచ్చు. అయితే కేంద్రం ఇచ్చిన రూ.151 కోట్లను ఏపీ ప్రభుత్వం పేరు మార్చి అమలు చేయాలని చూస్తోంది. దీనికి కొన్ని షరతులు పెట్టి పథకం నిర్వీర్యం కాకుండా చూడాలని భావిస్తోంది.

# 'ఉక్కు'పై కేంద్రం ద్వంద్వ వైఖరి

విశాఖపట్నం :వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు విమర్శించారు.స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గురువారానికి 1281వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎఐటియుసి కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రయివేటీకరించే ప్రసక్తే లేదని నెలన్నర క్రితం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని సందర్శించిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డి.కుమారస్వామి తెలపగా, నూటికి నూరు శాతం అమ్ముతామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. ఈ ద్వంద్వ వైఖరి తగదన్నారు.ఉక్కును కాపాడుకునేందుకు ఎటువంటి త్యాగాలకైనా కార్మికవర్గం సిద్ధంగా ఉందని తెలిపారు.

తక్షణమే ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు ప్రధాని మోడీ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో పోరాట కమిటీ నాయకులు కెఎస్ఎన్.రావు, డి.ఆదినారాయణ, మసేన్‌రావు, రామకృష్ణ, యు.రామస్వామి, మంత్రి రాజశేఖర్, నీరుకొండ రామచంద్రరావు, విల్లా రామ్మోహన్ కుమార్ పాల్గన్నారు. తొలుత దీక్షా శిబిరం వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

# 'మునుగోడు'లో రోడ్డు నెట్వర్క్‌ను రూపొందించండి : కోమటిరెడ్డి



చౌటుప్పల్: మునుగోడు నియోజకవర్గంలో ఉన్న పంచాయతీరాజ్ రోడ్ల అభివృద్ధికి రోడ్డు నెట్వర్క్ రూపొందించాలని ఆ శాఖ అధికారులను ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశించారు.ఇప్పటివరకు మునుగోడులో ఉన్న రోడ్లు ఎన్ని? ఇప్పటివరకు ఎన్ని రోడ్లకు ప్రపోజల్స్ పంపించారు...? కొత్తగా ఇంకా ఎన్ని కిలోమీటర్ల రోడ్లను నిర్మించాలి..? పంచాయతీ రాజ్ నుంచి రోడ్లు మరియు భవనాల రోడ్లుగా మార్చే రోడ్లు ఎన్ని ఉన్నాయి...? అనే అంశాలపై క్షుణ్ణంగా పంచాయతీరాజ్ అధికారులతో హైదరాబాద్‌లోని తన నివాసంలో శుక్రవారం సమీక్షించారు. కొత్తగా నిర్మాణం చేపట్టబోయే రోడ్డు మార్గాలతో పాటు ఇప్పటికే నిర్మాణంలో ఉన్న రోడ్డు మార్గాలలో బ్లైండ్ టర్నింగ్స్, ప్రమాదపు మూలమలుపులు, బ్లాక్ స్పాట్స్‌లను గుర్తించి ప్రమాదాల నిర్మూలనకు వెంటనే చర్యలు చేపట్టాలని, వాటికి సంబంధించిన నిధుల ఎస్టిమేషన్స్‌ను వెంటనే రూపొందించాలని ఆదేశించారు.ఈ ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్డు కనెక్టివిటీని అభివృద్ధి చేయడానికి సమగ్రమైన ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలని అధికారులను కోరారు. రోడ్లతోపాటు పంచాయతీరాజ్ పరిధిలో ఉన్న కొత్తగా నిర్మించబోయే గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్స్, అంగన్ వాడీ కేంద్రాల భవనాలు, డోర్లు, దోమలు రాకుండా మెష్‌తో కూడిన కిటికీలు, బాత్రూంలను నాణ్యతతో నిర్మించాలని ఆదేశించారు. అన్ని భవనాలకు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలన్నారు. ఇప్పటికే మునుగోడులో ఉన్న గ్రామపంచాయతీ భవనాల మరమ్మతులకు ఎస్టిమేషన్స్ రెడీ చేయాలని ఆదేశించారు.

# బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు కట్టుబడి ఉన్నాం: అదానీ పవర్




అమరావతి : తీవ్ర అల్లర్లతో అట్టుడికిపోతున్న బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా చేయడానికి కట్టుబడి ఉన్నామని అదానీ పవర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది.ఎగుమతి నిబంధనలకు ఇటీవల ప్రభుత్వం చేసిన సవరణ బంగ్లాదేశ్‌కు విద్యుత్‌ను అందించడానికి చేసుకున్న ఒప్పందాన్ని ప్రభావితం చేయదని పేర్కొంది. బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డ్ డిమాండ్ షెడ్యూల్, విద్యుత్ కొనుగోలు ఒప్పందంలోని నిబంధనల ప్రకారం విద్యుత్‌ను అందించడానికి అదానీ పవర్ కట్టుబడి ఉందని సంస్థ అధికారులు చెప్పారు.నవంబర్ 2017లో, అదానీ పవర్ బంగ్లాదేశ్ పవర్ డెవలప్‌మెంట్ బోర్డ్‌తో 25 సంవత్సరాల విద్యుత్ కొనుగోలు ఒప్పందం పై సంతకం చేసింది. దీనిలో భాగంగా జార?ండ్ రాష్ట్రంలోని అదానీ పవర్ 1,600 మెగావాట్ల గొడ్డ ప్లాంట్ నుంచి విద్యుత్‌ను పొరుగు దేశానికి ఎగుమతి చేయాల్సి ఉంటుంది. అయితే ఇటీవల కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ విద్యుత్ ఎగుమతి విషయంలో కొన్ని సవరణలు తీసుకొచ్చారు. అయితే ఈ సవరణల ద్వారా బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని సంస్థ పేర్కొంది. ఈ ప్లాంట్‌కు ఆస్ట్రేలియాలోని అదానీ గ్రూప్ గనుల నుండి బొగ్గును సరఫరా చేస్తారు.

# శ్రావణ మాసం ఎఫెక్ట్.. కొండెక్కిన పూల ధరలు



అమరావతి : శ్రావణ మాసం వచ్చిందంటే ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటుంది. ప్రతి ఇంట్లో పూజలు, నోములు, వ్రతాలు శుభకార్యాలతో మార్మోగుతాయి.ఈ శ్రావణంలో ప్రతిరోజూ పూజా కార్యక్రమాలతో పాటు పలు శుభకార్యాలు.. వివాహ ముహూర్తాలు, గృహప్రవేశాలు, నిశ్చితార్థాలు, నూతన వ్యాపార ప్రారంభోత్సవం.. శ్రావణమాసంలో లేదా కార్తీక మాసంలో ఎన్నో శుభకార్యాలు జరుగుతాయి. పువ్వుల ధరలు ఆ స్థాయిలో పెరిగాయి కాబట్టి ఎక్కువ పూల పరిమళాలు వెదజల్లే ఇల్లు ధనవంతుడిలా ఉంటుంది. శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని నగరంలోని పూల మార్కెట్లు కిటకిటలాడాయి. నగరవాసులు తెల్లవారుజాము నుంచే పూల కోసం మార్కెట్లకు పోటెత్తారు. బంతి, చామంతి, కనకాంబర, తామరపూలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.ఒక జత రూ.30కి లభించే కమలాలు నేడు దాదాపు రూ.100కి చేరాయి. గత నెల మల్లెలు కిలో రూ.550 ఉండగా ప్రస్తుతం రూ.1500 పలుకుతోంది. తెల్ల చామంతి రూ.200 నుంచి రూ.350, కనకాంబరం రూ.100 నుంచి రూ.300, పసుపు చామంతి రూ.150 నుంచి రూ.400, కలువ రూ.150 నుంచి రూ.500, జాజులు రూ.300 నుంచి రూ. .1,200 పలుకుతుండటంతో శ్రావణ మాసం కావడంతో ప్రజలకు తిప్పలు తప్పడంలేదు. మరోవైపు అమ్మవారికి పూల మాలలకు గిరాకీ ఎక్కువైంది. పూజలో ఉపయోగించే దండలను మరింత అందంగా తీర్చిదిద్ది మార్కెట్ లో అందుబాటులో ఉంచారు. అరటి కొమ్మలు, తమలపాకులు, అలంకరణకు ఉపయోగించే అన్ని రకాల పూలను కొనుగోలు చేసేందుకు నగర ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. అయితే సామాన్య ప్రజలు ఏ పువ్వుల ధరలు చూసిన అమ్మో.. అనే పరిస్థితి ఏర్పడింది.

# యాగంటి రథం ఏడుందో



కర్నూలు: స్వామిని అభిషేకించేందుకు టెట్రా ప్యాకెట్లలోని పాలు వినియోగిస్తుండటం గమనార్హం. ఏకశిలపై ఉన్న స్వామి, అమ్మవారి ప్రతిరూపాలు దెబ్బతిని విగ్రహం ఆనవాళ్లు మసకబారుతున్నాయి. విగ్రహాలకు వెండితొడుగు వేసి అభిషేకించాలని పురావస్తుశాఖ అధికారులు గతంలోనే సూచించినా పాటించడం లేదు.

**పురావస్తుశాఖ ఆదేశాలు బేఖాతర్**

ఆలయ ప్రాంగణం పురావస్తుశాఖ పరిధిలో ఉంది. ఎలాంటి మరమ్మతులు చేయాలన్నా పురావస్తుశాఖ అధికారుల సలహాలు, సూచనలు, అధికారిక అనుమతులు తీసుకోవాలి. వారి పర్యవేక్షణలోనే అభివృద్ధి పనులు చేయాల్సి ఉన్నా నిబంధనల్ని తుంగలోతొక్కేశారు. ఆలయ అభివృద్ధి పేరిట కొండ ప్రాంతాన్ని ఇష్టారాజ్యంగా తవ్వేశారు. దీనిపై పురావస్తుశాఖ అధికారులు ఆలయ అధికారులకు సంవత్సరం కిందటే నోటీసులు జారీ చేసి నివేదిక ఇవ్వాలని కలెక్టర్‌ను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకుల జోక్యం వల్ల నివేదికలేవీ బయటకు రాలేదు.

**పోస్టుల భర్తీపై అనుమానాలు**

సార్వత్రిక ఎన్నికలకు కొన్ని రోజుల ముందు అర్చక సహాయకుల పోస్టులను హడావుడిగా భర్తీ చేశారు. ఉన్న మూడింటినీ ఆలయ సిబ్బంది కుటుంబసభ్యులే దక్కించుకున్నారు. ఆ నియామక ప్రక్రియలో భారీగా డబ్బులు చేతులు మారినట్లు ఆరోపణలున్నా గత ప్రభుత్వం ఎలాంటి విచారణ జరపకపోవడం గమనార్హం.

**అనధికారిక వసూళ్ల పర్వం**

ఆలయ గర్భగుడికి పక్కనే అనధికార దుకాణాల ద్వారా రుద్రాక్షలు, కడియాలు, రుద్రాక్ష గొలుసులు, రక్షరేకులు విక్రయిస్తున్నారని విమర్శలురావడంతో మూడు రోజుల నుంచి తాత్కాలికంగా ఆపేశారు. ఆలయం వెనక ఆవునెయ్యితో దీపాలు వెలిగిస్తే మంచిదని ఒక్కొక్కరి నుంచి రూ.50 చొప్పున వసూలు చేసి ఆవు నెయ్యి పేరిట కల్తీ నూనె విక్రయించి మోసగిస్తున్నా చర్యల్లేవు.

**ఉద్యోగుల ఇష్టారాజ్యం**

స్వామి ప్రసాదం తయారీకి ప్రత్యేక ఏర్పాట్లు లేదు.. పర్యవేక్షణ చేసేవారూ లేరు. ప్రసాదంలో నాణ్యతతో పాటు రుచి లోపించిందని భక్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

# Naidu to unveil vision Vikasitha Andhra Pradesh 2047 on lines of Viksit Bharat on October 2

Hyderabad: Andhra Pradesh chief minister, N Chandrababu Naidu, said that the NDA government in the state has been striving to revive 'Brand AP' and that on the lines of prime minister Narendra Modi's Vision of Viksith Bharat, Vision-2047, to build Vikasitha Andhra Pradesh by 2047, will be taken up.In his independence day speech on Thursday in Vijayawada, Naidu said that Andhra Pradesh, which was in the grip of lawlessness, destruction of institutions, corruption, and land grabbing in the past five years, has regained its freedom with the NDA coming to power in the recent election.While the central government is moving forward with its Viksit Bharat-2047 plan, the state is preparing its Vision-2047 to build Vikasitha Andhra Pradesh by 2047, the Chief Minister observed. The details of Vision 2047 will be brought before the people on October 2, he added. Making it clear that there is no room for political vendetta in the TDP-led National Democratic Alliance (NDA) Government in the state, Naidu, said that his government will make all possible efforts to bring the past glory to the state.World Bank delegation meets Chandrababu Naidu, likely to support Amaravati projectStating that the state has suffered heavily due to the reverse rule adopted by the previous government rather than the bifurcation of the state, he said the people are now enjoying the fruits of freedom. Naidu asserted that, as promised during the electioneering, his government will certainly meet all the expectations of the people who are feeling vexed by the dark rule of the previous government.The Chief Minister said that the state has gone back by 30 years with the inefficient administration and corrupt regime of the previous government. Land, sand, wine, mine, and the drug mafia ruled the roost during the previous regime, he regretted."I am confident that the state will get back to its past glory, and we are taking all possible measures to build the brand AP," he stated. Simple government and effective governance are the main mottos of this government, he added. Regretting that the residual Andhra Pradesh did not have even the capital after the state was bifurcated, the Chief Minister said that the Centre has announced a special assistance of Rs 15,000 crore for buil ding Amaravati. The centre has also promised to complete the Pola varam project and special package for north-coastal Andhra and Prakasam, he stated.Declaring that the state government will soon discuss the bifurcation issues with Telangana, Naidu said that all the promises made to the people during electioneering will be implemented in letter and spirit. Maintaining that the inefficient administration of the previous government pushed the state into deep financial distress, Naidu said that per capita income has fallen to 9.5 percent from 13.2 percent. Inflation rose beyond imagination. "We are taking all possible measures to achieve a growth rate of 15 percent in the years to come," he added.Naidu made it clear that the state government is very keen on achieving zero poverty and felt that poverty could easily be reduced with the cooperation of the people. The Chief Minister appealed to the public to collaborate with the government in achieving a state free of poverty, stating that they are striving to attract investors who previously avoided the state due to the terrorist policies of the previous government.



# Modern judiciary requires an accessible, inclusive infrastructure: CJI Chandrachud



New Delhi [India] : Chief Justice of India (CJI) DY Chandrachud on Thursday said that a modern judiciary requires an accessible and inclusive infrastructure.Speaking at the event organized by the Supreme Court Bar Association (SCBA) to mark India's 78th Independence Day celebration, CJI Chandrachud emphasized that such infrastructure not only facilitates the ease with which lawyers navigate the Court but also fosters their sense of responsibility towards the judiciary.CJI Chandrachud, who hoisted the national flag on the Supreme Court lawns, was the Chief Guest at the event. Union Minister of State (I/C) for Law and Justice Arjun Ram Meghwal attended as the Guest of Honour, alongside SCBA President and Senior Advocate Kapil Sibal."When I emphasize the need for such changes, I keep two constituents at the forefront – the citizens and the Bar. A modern judiciary requires an accessible and inclusive infrastructure. The ease of lawyers to navigate the Court not only allows them to assist the Court with ease and efficiency but also for them to feel a sense of responsibility towards the institution of the judiciary as its custodian," CJI said.Speaking about the infrastructural initiative taken in the last six months in the Supreme Court Chandrachud said, "In the last six months, we have taken many infrastructural initiatives. The Supreme Court has extended fibre optics internet to lawyers' block, created consultation rooms in the east wing of the main building, constructed cubicles for lawyers who are wait-listed for chamber allotments, set up a multi-facilitation centre and renovated the office of the SCBA.""We have also created a new lounge for women members of the Bar. The establishment of a women-only space inside the Court premises will enhance the ability of woman lawyers to assist the Court and seek guidance from their seniors," CJI added.CJI said that a new accessibility help desk has been set up at the Supreme Court to make court truly a 'Court for All'"A new accessibility help desk has also been set up to make our court truly a 'Court for All'. The help desk would enhance the accessibility of persons with disability, women and senior citizens when approaching the Supreme Court," CJI said.CJI also explained the upcoming initiatives taken by the top court which includes building bigger creches for childcare in block E of the additional building and said that this facility will alleviate the problems that many parents, especially women, have to incur while navigating their professional life with parenthood."The Court will also see the construction of the advocates' wellness centre, upgradation of existing facilities and the air conditioning of the corridors lining Court Rooms 1 to 5 as well as block D of the Administrative building complex," CJI pointed out.CJI acknowledged the involvement and participation of all stakeholders and said that no task is accomplished without their involvement. He also said that the Supreme Court registry works tirelessly to bring the cases of the litigants before the Court.He also highlighted the second edition of the Hackathon, which seeks suggestions to improve the registry's functioning."We have recently announced the second edition of the Hackathon which invites suggestions to improve the working of the registry. After a successful hackathon last year, in which we received valuable suggestions from members of the Bar, we are now looking for suggestions to explore solutions in Artificial Intelligence-based technology for improving and streamlining the functioning of the registry. I encourage all of you to participate in this and help us make work better for you and the litigants," CJI said.The CJI praised the Bar's role in shaping significant constitutional and legal developments in India, saying, "The Bar has been responsible for the direction of many important constitutional and legal developments in our country which have furthered the aspirations of our freedom fighters. The legal community has been instrumental in rooting the Constitution on a firm basic structure, ushing in substantive due process, protecting the dignity of women, gender minorities, LGBTQ+ people and other marginalized communities. This festive journey of democracy and independence required your active and moral participation," CJI said.CJI stated that on Independence Day, we honour our commitment to realising the dreams of those who sacrificed their lives for the country and those who worked to make it even better.

# Mumbai-Ahmedabad Bullet Train: 21 km long tunnel in Arabian Sea

After proving its engineering prowess in the world by building the largest railway arch bridge on Chenab river, India is now ready to build a tunnel for high speed trains under the Arabian Sea.For this, the work of digging the tunnel with a boring machine will start soon. The most important task for the bullet train corridor being built between Mumbai and Ahmedabad is to build a tunnel under the Arabian Sea in Mumbai. This 21 km long tunnel is being built from Maharashtra Bandra-Kurla Complex to Shilphata. A 7 km long tunnel will be built under the sea in Thane Creek (intertidal zone). The depth of the tunnel will be 25 to 65 meters from the ground. Challenges like complex geographical layers and digging under ecologically sensitive water have come up in the construction of this tunnel.This tunnel being built under the sea is different from the tunnel of metro trains. For metro trains, TBMs with cutter heads of 5-6 meters diameter are used for tunnel construction, whereas here, TBMs with cutter heads of 13.1 meters diameter will be used. Three TBMs will be used for digging in 16 kilometers. The remaining 5 kilometers will be excavated using New Austrian Tunneling Method (NATM). After the construction of this tunnel, the bullet train will run at its full capacity i.e. at a speed of 320 kilometers per hour.This tunnel being built under the sea will be a single tube tunnel. Two tracks will be laid in it for the bullet train to come and go.



**Excavation at three places**

Excavation is being done in Ghansoli, Shilphata and Vikhroli for building the tunnel. The first TBM in Ghansoli will start digging towards Thane Creek at a depth of 39 meters in the next few months.

**Tunnel under water near Kolkata and Mumbai Metro**

Till now, Kolkata Metro has an underwater train tunnel in the Hooghly River. Then there is Mumbai Metro Rail Corporation's Line 3, which goes under the Mithi River, connecting Bandra Kurla Complex and Dharavi stations.

**Saved Flamingo Sanctuary and Mangrove Forest**

The main reason for taking the project underground is to save the protected Flamingo Sanctuary and Mangrove Forest in Thane Creek. It also helped avoid the challenge of land acquisition in a space-scarce city like Mumbai. NHARCL claims to have carried out multiple controlled blasting with adequate noise and air pollution prevention measures for the excavation.

# Kolkata top cop faces heat for rape-murder probe, BJP's 'botched up' charge

Kolkata's Commissioner of Police Vineet Goyal is facing mounting criticism over the police's probe into therape and murder of a 31-year-old trainee doctorat the city's RG Kar Medical College and Hospital.Even as the police claimed they did everything that was expected of them, theCalcutta High Court transferred the probe to the Central Bureau of Investigation (CBI), citing no significant progress in the police investigation.Now, the opposition BJP has also raised fingers at the Kolkata Police and Commissioner Goyal, calling the investigation "botched up" and pointing at his alleged involvement in the probe of a similar case in the past.Senior BJP leader Suvendu Adhikari said, "No Mr Commissioner, Vineet Goyal, you and your police force are not the target of any 'malicious media campaign'. You have drawn the ire of the people and criticism of the media because of your own deeds.""You lost the trust of public because of your attempts to botch up the investigation, not because of any media campaign," he added.Adhikari was responding toVineet Goyal's statement after a mob vandalised the RG Kar hospital, where heblamed a "malicious campaign" on social media against the police."What has happened here is because of the wrong media campaign, which has been malicious... What has the Kolkata Police not done? It has done everything in this case... We have tried to satisfy the family but the rumours are being floated... I am extremely angry. We have not done anything wrong," the Commissioner said."Because of a malicious media campaign, Kolkata police have lost the trust of the people. We have never said that there is only one person (accused), we have said that we are waiting for scientific evidence and it takes time... Just based on rumours, I can't arrest a young PG student, it's against my conscience. There is so much pressure from the media, I have been very clear that we have done what is right. Now, the CBI is investigating it. They'll do a fair deal. We will give all support to the CBI," he added.BJP IT cell chief Amit Malviya also tried to corner the Commissioner by referring to his alleged invovlement in the probe of a 2013 gangrape case. "Meet Vineet Kumar Goyal, Commissioner of Kolkata Police. He, as Inspector General of CID, was the investigating officer in the much publicised Kamduni rape and murder case, which he botched up completely. Similar modus-operandi, of inflicting scratch marks on the victim's body, as seen in the Kamduni case, were followed in RG Kar case too," Malviya said.Malviya was referring to the gangrape and murder of a 20-year-old woman in Barasat's Kamduni village in 2013.To back up his claim, Malviya shared a video from a hearing at Calcutta High Court over the petitions filed in the trainee doctor's rape and murder case. In the video, one of the counsels of the petitioners, who were demanding a CBI probe into the case, questions Vineet Goyal's role into the case, giving reference of his involvement in a similar case in the past.On August 12, Mamata Banerjee gave a stern warning to the Kolkata Police that the CBI



would be handed the case if the cops are unable to crack the matter by Sunday, August 18.However, on August 13, the Calcutta High Court transferred the probe to the CBI after the victim's parents pleaded for an independent probe. In its order, the court criticised the police's investigation and the way the case was handled from the very beginning."One more aspect, which is also quite disturbing, is that a case of unnatural death has been registered with the Tala Police Stationâ?¦ It is submitted that under normal circumstances, a case of unnatural death is registered when there is no complaint," the court noted.

### WHO IS IPS VINEET GOYAL?

Vineet Goyal, a 1994-batch IPS officer, is the current Commissioner of the Kolkata Police. He was appointed as the Commissioner of Kolkata Police on January 1, 2022, replacing Soumen Mitra who retired on December 31, 2021.He is an alumnus of IIT Kharagpur and has served in various key positions in both Kolkata Police and the state police.Before becoming the Commissioner, Goyal was the Additional Director-General (ADG) of the state police's Special Task Force (STF). He has also worked as a Deputy Commissioner of Police (DCP), including DCP (Traffic), and rose to the post of Additional Commissioner of Police.Last month, the Union Home Ministry initiated disciplinary action against Goyal and Deputy Commissioner (DCP) Central Indira Mukherjee for allegedly maligning the office of the West Bengal Governor and violating protocol.

# Chandrababu Naidu relaunches Anna Canteens in Gudivada, commits to serving affordable meals across Andhra Pradesh

Relaunching the Anna Canteen at Gudivada on Thursday, Chief Minister Chandrababu Naidu said that the main aim of the Anna Canteens is that the poor should not go hungry.The Chief Minister felt that the Rs 5 per each meal being supplied at the Anna Canteens is of great help for the poor, the daily-wage earners and the labourers."What more satisfaction do you have than filling the empty stomachs of the poor," Chandrababu Naidu remarked.Chandrababu, and with his wife, Nara Bhuvaneswari, had their meal along with common citizens after declaring the Anna Canteen opened at Gudivada. He said an action plan will be formulated to run these canteens on a permanent basis and without any hurdles.Declaring that 203 such canteens will be launched across the State, the Chief Minister said that the total expenditure for maintaining these canteens is Rs 53 lakh per day. "More and more persons are showing interest to liberally donate for the Anna Canteens, which are launched taking inspiration from the TDP founder, the Late NT Rama Rao, and the most popular Dokka Seethamma," he added."I have taken up various programmes but I really feel happy to inaugurate such a great scheme like Anna Canteen, particularly on the occasion of the Independence Day," Chandrababu stated.Recalling that he had launched the Anna Canteen in Gudivada itself when NT Rama Rao had become the chief minister for the first time, Chandrababu said that he had personally come here to relaunch the canteen as the TDP-led NDA Government has taken a decision that none should go hungry at a place where the Late NTR is born.Recalling the great services of Late Dokka Seethamma, who served food to whoever had come to her feeling hungry, he said that this is the reason as to why Dokka Seethamma remains in the hearts of the people permanently. Stating that 100 Anna Canteens are relaunched on Thursday, Chandrababu said that by end of September 203 such canteens will be reopened across the State, including in tribal areas.About 350 persons will be served food in each canteen and the number will be increased depending on how the people receive it, he added."We are going to spend Rs 200



cr per annum for the maintenance of these canteens," the Chief Minister said.Making it clear that he will not allow trees to be cut down along his way like the leader who headed the previous government, Chandrababu said that rachabanda is his platform."Simple Government and effective governance is my policy. I move amidst all of you and will resolve all the problems that you are facing," Chandrababu Naidu stated.For those who come forward to donate for Anna Canteens an account has been opened with the Chandramouli Nagar branch of the SBI in Guntur with account number 37818165097 ISFCSBIN. Chandrababu said that his Government is available for everyone 24/7 to resolve any kind of issues

# NHAI Delayed Land Acquisition, Says CM Mann In Reply To Nitin Gadkari

Chandigarh: Punjab chief minister Bhagwant Mann in his reply to Union road transport and highways minister Nitin Gadkari has blamed the National Highways Authority of India (NHAI) for the delay in land acquisition and said that the two incidents of threats and violence stemmed from causes attributable to its concessionaire/contractor.Gadkari had written to Mann on August 9 raising concerns over threats and incidents of violence with the contractors and staff of national highway authority of India (NHAI) and demanding stern action against the perpetrators. He had also pointedly cautioned the Punjab government that NHAI will have no other option but to terminate eight more severely affected projects spanning 293 km and costing Rs 14,288 crore if the law and order situation does not improve.Replying to the Central minister, Mann in his letter sent on Tuesday, said that the state government



has been proactively supporting NHAI in land acquisition and other related matters and this is the reason, that barring a few exceptions, most of the NHAI projects in the state are on track.The chief minister said that in both the cases referred by Gadkari, the local police promptly registered FIRs under relevant provisions of law and arrests have been made. He held that during investigation it has been found that one incident was the outcome of over excavation of land by NHAI concessionaire/contractor and the second incident was the outcome of non-payment of financial dues by the concessionaire/contractor to its sub-contractor.He said that as far as land acquisition related issues are concerned, the Union minister must appreciate that farmers of the state are deeply attached to their land, for it being their main source of livelihood so farmers are reluctant to part with their lands, if they feel that the compensation is not adequate.However, he bemoaned that NHAI chose to challenge the arbitrator's award or took inordinately long time in accepting the award due to which the acquisition process was delayed. Mann held that there are a number of cases in which possession of land was given to NHAI, but its contractors took a long time in mobilising their machinery and starting the work due to which the farmers started cultivating the land again.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

రాయల్ సినిమా

రాయల్ స్పోర్ట్స్

## సుజిత్‌తో పాన్ ఇండియా మూవీ... క్లారిటీ ఇచ్చిన నాని



నాచురల్ స్టార్ నాని ఆగస్టు 29 సరిపోదా శనివారం సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో రెడీ అవుతున్న ఈ సినిమా ట్రైలర్ రీసెంట్ గా వచ్చింది. ట్రైలర్ కి పబ్లిక్ నుంచి మంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడం విశేషం. మొదటి మూడు సినిమాలు క్లాస్ కంటెంట్ తో చేసిన వివేక్ ఆత్రేయ సరిపోదా శనివారం సినిమాని మాత్రం కంప్లీట్ మాస్ యాక్షన్ చిత్రంగా తెరకెక్కించారు. సినిమాలో నాచురల్ స్టార్ నాని క్యారెక్టరైజేషన్ కూడా చాలా కొత్తగా ఉండబోతుందని తెలుస్తోంది. అదిరిపోయే మాస్ ఎలివేషన్ ఎలిమెంట్స్ ఈ సినిమాలో పుష్కలంగా ఉంటాయని ట్రైలర్ బట్టి అర్ధమవుతోంది. ఎస్ జె సూర్య ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా కనిపించబోతున్నాడు. ఆయన క్యారెక్టర్ కూడా చాలా వైలెంట్ గా డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. నాని, ఎస్ జె సూర్య మధ్య పోరు ప్రేక్షకుల్ని ఎంగేజ్ చేయడం గ్యారెంటీ అని చిత్ర యూనిట్ బలంగా నమ్ముతోంది. జేక్స్ బిజోయ్ సంగీతం కూడా ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని ట్రైలర్ లోనే స్పష్టమైంది. గత ఏడాది దసరా, హాయ్ నాన్న సినిమాలతో నాని ప్రేక్షకుల ముందుకి వచ్చి సక్సెస్ అందుకున్నారు.సరిపోదా శనివారంతో హ్యాట్రిక్ హిట్ ని అందుకుంటారని ఆయన అభిమానులు కూడా భావిస్తున్నారు. ఇదిలా ఉంటే నాని లైనప్ లో మరో మూడు సినిమాలు ఉన్నాయి. సుజిత్ దర్శకత్వంలో నాని మాఫియా బ్యాక్ డ్రాప్ కథాంశంతో మూవీ చేయబోతున్న సంగతి తెలిసిందే. గతంలో ఈ సినిమా ఆగిపోయిందనే ప్రచారం నడిచింది. ఓవర్ బడ్జెట్ కారణంగా ఈ సినిమా క్యాన్సిల్ అయినట్లు టాక్ తెరపైకి వచ్చింది. అయితే అందులో ఎలాంటి వాస్తవం లేదంట. నాని ప్రస్తుతం సరిపోదా శనివారం మూవీ ప్రమోషన్స్ లో భాగంగా ఇంటర్వ్యూలు ఇస్తున్నాడు.ఈ సందర్భంగా సుజిత్ తో చేయబోయే సినిమాపై క్లారిటీ ఇచ్చాడు. ఆ మూవీ కచ్చితంగా ఉంటుందని చెప్పారు. సుజిత్ తో చేయబోయే సినిమా చాలా పెద్ద ప్రాజెక్ట్ అని నాని తెలిపాడు. ఆ చిత్రంలో సుజిత్ తనని చాలా కొత్తగా, మోస్ట్ వైలెంట్ మెన్ గా చూపించబోతున్నాడని నాని చెప్పుకొచ్చాడు. కచ్చితంగా తన కెరియర్ లో సుజిత్ సినిమా చాలా స్పెషల్ అవుతుందని అన్నారు. హైవోల్టేజ్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ కథాంశంతో ఈ మూవీ ఉంటుందని నాని ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు.డివివి దానయ్య నిర్మించనున్న ఈ సినిమాని నాని వచ్చే ఏడాదిలో మొదలెట్టే అవకాశం ఉందంట. సరిపోదా శనివారం తర్వాత శ్రీకాంత్ ఓదేల దర్శకత్వంలో మూవీ స్టార్ట్ కాబోతున్నట్లు తెలుస్తోంది. దీని తర్వాత సుజిత్ మూవీ సెట్స్ పైకి వెళ్లే ఛాన్స్ ఉందంట. మరో వైపు శైలేష్ కొలను దర్శకత్వంలో హిట్ 3 సినిమాని నాని చేయాల్సి ఉంది. అయితే దానిని సుజిత్ మూవీ కంటే ముందుగా స్టార్ట్ చేస్తాడా లేదంటే తరువాత ఉంటుందా అనేది తెలియాల్సి ఉంది.

# 'ఆయ్' మూవీ రివ్యూ

**నటీనటులు: నార్నె నితిన్-నయన్ సారిక-రాజ్ కుమార్ కసిరెడ్డి-అంకిత్ కోయ-మైమ్ గోపి-వినోద్ కుమార్ తదితరులు**
**సంగీతం: రామ్ మిరియాల-అజయ్ అరసాల**
**నేపథ్య సంగీతం: అజయ్ అరసాల**
**ఛాయాగ్రహణం: సమీర్ కళ్యాణి**
**నిర్మాతలు: బన్నీ వాసు-విద్య కొప్పినీడి**
**దర్శకత్వం: అంజి కె.మణిపుత్ర**



**'మ్యాడ్' మూవీతో సైలెంటుగా టాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చేశాడు జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నె నితిన్. అందులో ముగ్గురు హీరోల్లో ఒకడిగా కనిపించిన నితిన్.. ఇప్పుడు సోలో హీరోగా 'ఆయ్' మూవీ చేశాడు. ప్రముఖ నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్-2 ఈ చిత్రాన్ని ప్రొడ్యూస్ చేయడం విశేషం. కొత్త దర్శకుడు అంజి.కె.మణిపుత్ర రూపొందించిన ఈ చిత్రం ఈ రోజే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. దీని విశేషాలేంటో చూద్దాం పదండి.**

**కథ:**కార్తీక్ (నార్నె నితిన్) అమలాపురం కుర్రాడు. హైదరాబాద్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసే అతను.. కరోనా సమయంలో ఇంటి నుంచే పని చేయడం కోసం తన ఊరికి వచ్చేస్తాడు. అక్కడ ఓవైపు పని చేసుకుంటూనే.. తన చిన్న నాటి స్నేహితులైన సుబ్బు (రాజ్ కుమార్ కసిరెడ్డి).. హరి (అంకిత్ కోయ)లతో కలిసి సరదాగా గడిపేస్తుంటాడు. కొన్ని రోజుల తర్వాత కాలేజీ స్టూడెంట్ అయిన పల్లవి (నయన్ సారిక)తో అతను ప్రేమలో పడతాడు. తర్వత పల్లవి కూడా అతణ్ని ప్రేమిస్తుంది. ఇక పెళ్లే తరువాయి అనుకున్న సమయంలో పల్లవికి వేరే అబ్బాయితో పెళ్లిచూపులు అవుతాయి. ఆ పెళ్లికి పల్లవి కూడా ఓకే చెప్పేయడంతో కార్తీక్ షాకవుతాడు. ఇంతకీ పల్లవి మనసు మారిపోవడానికి కారణమేంటి.. ఆమెను దక్కించుకోవడానికి కార్తీక్ ఏం చేశాడు.. చివరికి వీళ్లిద్దరూ కలిశారా లేదా అన్నది మిగతా కథ.

**కథనం-విశ్లేషణ:**తెలుగు సినిమాల్లో బహుశా ప్రపంచంలో మరే భాషలోనూ కామెడీ వర్ధిల్లి ఉండదు అంటే అతిశయోక్తి కాదు. ఒకే సినిమాలో పది మందికి పైగా కమెడియన్లను పెట్టి నాన్ స్టాప్ కామెడీతో ప్రేక్షకులను ఉక్కిరి బిక్కిరి చేసిన దర్శకులు చాలామందే ఉన్నారు మన తెలుగు సినిమాలో. జంధ్యాల.. ఈవీవీ సత్యనారాయణ.. రేలంగి నరసింహార్షావు లాంటి ముందు తరం దిగ్గజాల వారసత్వాన్ని తర్వాతి దర్శకులు కూడా చాలా ఏళ్ల పాటు బాగానే కొనసాగించారు. కానీ గత దశాబ్ద కాలంలో మాత్రం తెలుగు కామెడీ ప్రమాణాలు పడిపోతూ వస్తున్నాయి. ఓవైపు కామెడీ డైరెక్టర్లు-రైటర్లు ప్రభావం కోల్పోతూ వస్తే.. మరోవైపు జబర్దస్త్ పుణ్యమా అని సినిమా కామెడీ చెల్లని కాసుగా మారిపోయింది. దీంతో కామెడీ స్టైల్ మార్చుకోక తప్పని పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలోనే 'డంబ్'.. 'కేర్ ఫ్రీ' క్యారెక్టర్లను పెట్టి 'జాలీ'గా అనిపించే కామెడీ చేయడం ఇప్పుడు ట్రెండుగా మారుతోంది. 'జాతిరత్నాలు'.. 'మ్యాడ్' లాంటి సినిమాలు ఈ కోవకే చెందుతాయి. వాటిలో పాత్రలు చాలా వరకు ఎర్రిమాలోకాల్లా అనిపిస్తాయి. అంతే కాక ప్రపంచం ఏమైపోయినా తమ దారి తమదే అన్నట్లుగా కేర్ ఫ్రీ యాటిట్యూడ్ తో నడిచిపోతుంటాయి. ఓవర్ ఎమోషన్లు.. డ్రామా ఏమీ లేకుండా ఫన్నీ యాటిట్యూడ్ తో నవ్వులు పండిస్తుంటాయి ఈ చిత్రాల్లోని పాత్రలు. 'ఆయ్' కూడా ఆ కోవకు చెందిన సినిమానే. కాకపోతే పైన చెప్పుకున్న చిత్రాలకు భిన్నంగా గోదావరి బ్యాక్ డ్రాప్ లో.. ఒక పల్లెటూరిలో నడిచే కథ ఇది. రెండు గంటల 20 నిమిషాల నిడివిలో అసలు బోర్ అన్నదే లేకుండా 95 శాతం సినిమాలో నవ్వులు పండిస్తూ.. చివర్లో చిన్న ఎమోషనల్ టచ్ ఇచ్చి మంచి ఫీల్ తో థియేటర్ల నుంచి ప్రేక్షకులను బయటికి పంపిస్తుంది.

'జాతిరత్నాలు'.. 'మ్యాడ్' సినిమాల్లో మాదిరే ముగ్గురు స్నేహితులు కలిసి చేసే అల్లరే 'ఆయ్'కు ప్రాణం. కాకపోతే ఆ రెండు చిత్రాలతో పోలిస్తే దీన్ని భిన్నంగా నిలిపేది గోదావరి నేపథ్యం. అక్కడి భాష.. యాస.. మనుషుల తీరు మీద దర్శకుడికి మంచి అవగాహనే ఉన్నట్లుంది. అందుకే పాత్రలు చాలా సహజంగా.. వారి మధ్య సంభాషణలు భలే చమత్కారంగా అనిపిస్తాయి. ముగ్గురు కుర్రాళ్ల అల్లరి.. మధ్యలో ఓ అమ్మాయితో హీరో ప్రేమాయణం.. ఈ ప్రేమలో ఓ సమస్య.. దానికి పరిష్కారం.. ఇలా చాలా సింపుల్ లైన్లో నడిచిపోయే సినిమా ఇది. మామూలుగా ప్రేమకు ప్రధానంగా అడ్డొచ్చేది కులం. ఈ సినిమాలోనూ అంతే. అలా అని ఆ టాపిక్ ను దర్శకుడు యమ సీరియస్ గా డీల్ చేసి.. కులం అడ్డుగోడల గురించి క్లాసులేమీ పీకేయలేదు. స్నేహానికి కులం అడ్డు కాదు.. కానీ ప్రేమకు-పెళ్లికి మాత్రం అది అడ్డు కానంతగా సమాజం మారలేదు.. ఎప్పటికీ మారదు కూడా అంటూ కథానాయికతో చాలా వాస్తవికమైన డైలాగ్ చెప్పించాడు దర్శకుడు. అంతే కాక హీరోను తన కులం అనుకుని ప్రేమించి.. అతను వేరే కులం అని తెలుసుకుని.. తనంటే ఇష్టం ఉన్నా సరే తండ్రి ఒప్పుకునే అవకాశం లేదు కాబట్టి.. తేడా వస్తే అతణ్ని చంపించేస్తాడని తెలిసి ఆమె తన ప్రేమను చంపేసుకోవడం కూడా చాలా రియలిస్టిగ్గా కొత్తగా అనిపిస్తుంది. కథల్లో కులం టాపిక్ రాగానే పాత్రలతో ఎక్కడలేని ఆదర్శాలు మాట్లాడించేసి నాటకీయత పెంచేస్తుంటారు దర్శకులు. కానీ ఈ సినిమాలో దర్శకుడు ఆ టాపిక్ ను డీల్ చేసిన విధానం మాత్రం చాలా ప్రత్యేకంగా అనిపిస్తుంది. అదేంటన్నది తెర మీదే చూడాలి.

ఇక 'ఆయ్' మూవీకి మేజర్ హైలైట్ అయిన ముగ్గురు ప్రధాన పాత్రధారుల అల్లరి గురించి మాట్లాడాలి. సినిమాకు హీరో నార్నె నితినే కానీ.. కామెడీలో మాత్రం లీడ్ రోల్ రాజ్ కుమార్ కసిరెడ్డినే. ఇప్పటిదాకా చిన్న చిన్న పాత్రల్లో తన ప్రత్యేకతను చాటుకున్న ఈ టాలెంటెడ్ యాక్టర్.. 'ఆయ్'లో చెలరేగిపోయాడు. ఐదేళ్ల పాటు ఓ అమ్మాయిని ప్రేమించి.. కొన్ని రోజుల ముందు అదే అమ్మాయికి లైనేయడం మొదలుపెట్టిన తన ఫ్రెండుకి తన లవర్ని త్యాగం చేసే పాత్రలో అతను చేసిన కామెడీ చాన్నాళ్లు గుర్తుండిపోతుంది. కేవలం ఈ ప్రేమ-త్యాగం అనే కాన్సెప్ట్ చుట్టూనే దాదాపు గంట కామెడీ నడుస్తుంది సినిమాలో. కానీ ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టించకుండా ఆ కామెడీని పండించడంలో దర్శకుడి రైటింగ్-టేకింగ్.. గోదావరి స్టైల్లో సాగిన రాజ్ కుమార్ పర్ఫెక్ట్ కామెడీ టైమింగ్.. మిగతా ఇద్దరు నటుల సహకారం కీలక పాత్ర పోషించాయి. పంచుల మీద పంచులు వేస్తూ.. ఒక జోక్ ను ఎంజాయ్ చేసేలోపే ఇంకోటి వదులుతూ ముగ్గురు మిత్రుల బృందం ప్రేక్షకులను నాన్ స్టాప్ నవ్వుల్లో ముంచెత్తుతుంది. అలా అని సిచువేషన్లు.. సన్నివేశాలు ఏమంత ప్రత్యేకంగా ఏమీ ఉండవు. ఎప్పుడూ చూసే సీన్లే అయినా.. కామెడీ మంచి టైమింగ్ లో సాగిపోవడంతో నవ్వులకు ఢోకా ఉండదు. రొమాంటిక్ ట్రాక్ సైతం సరదాగా.. హాయిగా సాగిపోతుంది. మధ్య మధ్యలో మంచి పాటలు వచ్చిపోతుంటాయి. హీరో లవ్ ఫెయిలయ్యాక కూడా కథను సీరియస్ టోన్లోకి తీసుకెళ్లకుండా లైటర్ వీన్లోనే నడిపించడం 'ఆయ్' ప్రత్యేకత. అందుకే ఎక్కడా కామెడీ టెంపో తగ్గలేదు. చివరి 20 నిమిషాల్లో మాత్రమే వ్యవహారం సీరియస్ అవుతుంది. ఆ కొంత టైంలో దర్శకుడు సింపుల్ సీన్లతోనే ఎమోషన్లను కూడా బాగానే పండించాడు. హీరోకూ ఎందుకూ పనికి రాని వాడిలా కనిపించే అతడి తండ్రి.. తన ప్రేమ సమస్యను ఎలా పరిష్కరించాడన్నది చాలా గమ్మత్తుగా అనిపించే విషయం. ఆ గమ్మత్తేంటో తెర మీదే చూడాలి. ఒక్క సన్నివేశంతో హీరో తండ్రి పాత్ర క్లైమాక్సులో హీరోలా రూపాంతరం చెందింది. అల్లరి చిల్లరిగా కనిపించే హీరోయిన్ పాత్రలోని గాఢతను కూడా ఒక్క సన్నివేశంతో భలేగా చూపించాడు దర్శకుడు. మొత్తంగా చాలా వరకు కామెడీగా కథను నడిపించి.. చివర్లో చిన్న ఎమోషనల్ టచ్ ఇచ్చి 'ఆయ్'ని కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ లాగా మలిచాడు దర్శకుడు. ఇదేమీ కొత్త కథ కాదు. గొప్ప కథా కాదు. కానీ ఈ వీకెండ్ సరదాగా నవ్వుకుని కాలక్షేపం చేయడానికి ఏమాత్రం ఢోకా లేని చిత్రం.. ఆయ్.

**నటీనటులు:**తన తొలి చిత్రం 'మ్యాడ్'లో నార్నె నితిన్ చాలా సాధారణంగా.. మూడీగా కనిపించాడు. కానీ 'ఆయ్'లో మాత్రం హుషారుగా నటించాడు. తన పాత్ర యూత్ కు బాగా రిలేటయ్యేలా డిజైన్ చేయగా.. నితిన్ అందుకు తగ్గట్లుగా నటించాడు. అతను కామెడీని బాగానే పండించగలిగాడు. లుక్స్.. నటనలో ఈజ్ పరంగా నితిన్ ఇంకా మెరుగుపడాల్సి ఉంది కానీ.. తొలి చిత్రంతో పోలిస్తే మాత్రం చాలా బెటర్ అయ్యాడు. హీరోయిన్ నయన్ సారిక కుర్రాళ్లను కట్టి పడేస్తుంది. 'గం గం గణేశ'లో చాలా మామూలుగా కనిపించిన ఈ అమ్మాయి.. 'ఆయ్'లో మాత్రం అదరగొట్టేసింది. ఎక్స్‌ప్రెసివ్ కళ్లు తన ప్రధాన ఆకర్షణ. సారికకు మేకప్ బాగా కుదిరింది. తన చలాకీ నటన.. మేనరిజమ్స్ ఆకట్టుకుంటాయి. ఇప్పటికే కమెడియన్ గా రాజ్ కుమార్ కసిరెడ్డికి మంచి పేరున్నప్పటికీ ఈ సినిమా తన కెరీర్ కు పెద్ద టర్నింగ్ పాయింట్ కావచ్చు. అతను ప్రతి సన్నివేశంలోనూ నవ్వుల్లో ముంచెత్తేశాడు. మరో ముఖ్య పాత్రలో నటించిన అంకిత్ కోయ సైతం బాగా చేశాడు.. నవ్వించాడు. హీరోతో కలిసి ఈ ఇద్దరూ చేసిన అల్లరి సినిమాకు మేజర్ హైలైట్. వినోద్ కుమార్.. మైమ్ గోపిల పాత్రల స్క్రీన్ టైం తక్కువే కానీ.. వాటి ఇంపాక్ట్ మాత్రం ఎక్కువే. ముఖ్యంగా వినోద్ కుమార్ క్లైమాక్సులో బాగా హైలైట్ అయ్యాడు. చాన్నాళ్ల తర్వాత ఆయనకు గుర్తుండిపోయే పాత్ర దక్కింది. మిగతా నటీనటులంతా ఓకే.

**సాంకేతిక వర్గం:**'ఆయ్' సినిమాలో నాలుగు పాటలుంటే రామ్ మిరియాల.. అజయ్ అరసాల సగం సగం పాటల్ని పంచుకున్నారు. ఇద్దరూ హుషారైన పాటలే అందించారు. అజయ్ నేపథ్య సంగీతం కూడా మంచి ఫ్లోలో సాగింది. సినిమా నడతకు తగ్గట్లే బ్యాగ్రౌండ్ స్కోర్లోనూ ఒక చమత్కారం ఉండేలా చూసుకున్నాడు అజయ్. సమీర్ కళ్యాణి ఛాయాగ్రహణం కూడా ఆకట్టుకుంటుంది. గోదావరి పల్లెటూరి ఫ్లేవర్ విజువల్స్ లో కనిపిస్తుంది. గీతా ఆర్ట్స్ వారి నిర్మాణ విలువలకేమీ ఢోకా లేదు. కథగా వింటే ఏమంత గొప్పగా అనిపించకపోయినా.. కొత్త దర్శకుడి నరేషన్ మీద నమ్మకం పెట్టి ఇలాంటి సినిమా తీయడంలో నిర్మాతల అభిరుచిని మెచ్చుకోవాలి. ఇక దర్శకుడు అంజి.కె.మణిపుత్రది ప్రామిసింగ్ డెబ్యూ. కామెడీ పండించడం కత్తి మీద సాములా మారిన ఈ రోజుల్లో అతను ఆ పనిని అలవోకగా చేసేశాడు. కొత్త దర్శకుడు అనే ఫీలింగ్ రానివ్వకుండా క్లారిటీతో సినిమా తీసినట్లు అనిపిస్తుంది. మూవీలో ఎక్కడా కృత్రిమంగా అనిపించకుండా సహజంగా జోకులు పేలడం.. నవ్వులు పండడం విశేషం. సినిమా మొత్తంలో ఓ పావు గంట మినహా ఫన్నే ఉంటుంది. దాన్ని ఎంత బాగా డీల్ చేశాడో.. ఆ పావు గంట ఎమోషన్లను కూడా అంతే బాగా వర్కవుట్ చేశాడు అంజి.

## జీవితంలోని ప్రతీ దశను గౌరవించాలి.. నిరంతరం శ్రమించాలి: కోహ్లీ



అంతర్జాతీయ సిరీస్‌లు లేకపోవడంతో విరాట్ కోహ్లీ తన కుటుంబంతో కలిసి లండన్ వెళ్లాడు. అక్కడి వీధుల్లో చక్కర్లు కొడుతున్న వీడియోలు వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే.జీవితంలో ఎత్తు పల్లాలను చవిచూసిన విరాట్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. విజయాలను మాత్రమే కాకుండా.. క్లిష్ట పరిస్థితుల్లోనూ నిబ్బరంగా ఉండటం చాలా ముఖ్యమని కోహ్లీ వ్యాఖ్యానించాడు. తన కెరీర్‌లో ఉన్నతస్థితికి వెళ్లిన కోహ్లీ.. ఒకానొక దశలో విఫలమై నిరాశకు గురైన సందర్భాలూ ఉన్నాయి."జీవితంలోనైనా, కెరీర్‌లోనైనా ఏమంత గొప్పగా లేనప్పుడు ఎలా స్పందిస్తారు? వాటిని ఎదుర్కొని ఎలా ముందుకుసాగుతారు? ఈ విషయాలు చాలా సున్నితమైనవి. మనం అనుకున్నవిధంగా ఫలితాలు సాధించనప్పుడు ఏ పనీ చేయలేం. ప్రాక్టీస్‌కు వెళ్దామని అని ఉండదు. జిమ్‌లో కసరత్తులపై ఆసక్తి పోతుంది. జీవితంలో కేవలం విజయం సాధించినప్పుడు సంబరాలు చేసుకోవడమే కాదు.. క్లిష్ట పరిస్థితుల్లోనూ నిబ్బరంగా ఉండేందుకు ప్రయత్నించాలి. కఠినంగా శ్రమించేందుకు ముందడుగు వేయాలి. సక్సెస్‌తో సంబంధం లేకుండా కష్టపడాలి. నావరకైతే అదే అసలైన గేమ్. ఇదంతా దేవుడి పరీక్షగా భావించాలి. ఉన్నతస్థాయిలో కష్టపడకపోతే.. వచ్చిన అవకాశాలను కూడా సద్వినియోగం చేసుకోలేం" అని కోహ్లీ వెల్లడించాడు.వన్డేల్లో 50 సెంచరీలు చేసిన బ్యాటర్‌గా రికార్డు సృష్టించిన విరాట్ కోహ్లీ కూడా దాదాపు మూడేళ్లపాటు ఏ ఫార్మాట్‌లోనూ శతకం చేయలేదు. హాఫ్ సెంచరీలు చేసి జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. అయినా, సరే సెంచరీ చేయలేదనే కారణంతో చాలా విమర్శలు ఎదుర్కొన్నాడు. చివరిగా 2022 టీ20 ప్రపంచకప్‌లో అఫ్గాన్‌పై శతకం చేశాడు. అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌లో కోహ్లీకిదే తొలి సెంచరీ కావడం విశేషం. ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోలేదు. గతేడాది వన్డే ప్రపంచ కప్‌లో టాప్ స్కోరర్‌గా విరాట్ నిలిచాడు. బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ కోసం వచ్చే నెలలో స్వదేశానికి రానున్నాడు. అప్పటివరకు లండన్‌లోనే ఉంటాడని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి.

## వచ్చేసారి పతకం తెస్తా.. నాకు ఫోన్‌ను దూరంగా ఉంచారు: మోదీతో లక్ష్యసేన్



పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత అథ్లెట్లతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భేటీ అయిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలను సోషల్ మీడియా వేదికగా మోదీ పంచుకొన్నారు.ఈ సందర్భంగా ప్రతిఒక్కరితో ప్రధాని సంభాషించారు. ఒలింపిక్స్‌లో పతకం సాధిస్తాడని అంతా అంచనా వేసిన అథ్లెట్లలో షట్లర్ లక్ష్యసేన్ ఒకడు. కీలక సమయంలో ఓటమిపాలై ఇంటిముఖం పట్టాడు. దీనిపై సోషల్ మీడియాలో విపరీతమైన చర్చ జరిగింది. దానిపై ఏమనుకున్నావని లక్ష్యసేన్‌ను ప్రధాని మోదీ అడిగారు. అవేవీ తనకు తెలియకుండా కోచ్ ప్రకాశ్ పదుకొనే ఫోన్‌ను దూరంగా ఉంచినట్లు ప్రధాని మోదీకి లక్ష్యసేన్ తెలిపా డు."మ్యాచులు ఉన్నప్పుడు నావద్ద ఫోన్ లేకుండా ప్రకాశ్ సర్ చూశారు. ఆయన చాలా స్ట్రిక్ట్. మమ్మల్ని ఏకాగ్రత కోల్పోకుండా ఇలా చేశారు. మ్యాచ్‌లు అయిన తర్వాతనే నాకు ఫోన్ ఇచ్చేవారు. నాకు దేశవ్యాప్తంగా భారీగా మద్దతు లభించింది. పారిస్ ఒలింపిక్స్ నాకు చాలా అనుభ వాలను ఇచ్చింది. నేర్చుకోవడానికి అద్భుత అవకాశం కల్పించింది. పతకానికి చేరువగా వచ్చి కోల్పోవడం తీవ్రంగా బాధించింది. తప్పకుండా వచ్చేసారి పతకం సాధిస్తాననే నమ్మకంతో ఉన్నా" అని లక్ష్యసేన్ వెల్లడించాడు.

### శ్రీజేశ్‌కు అద్భుత ఫేర్‌వెల్ ఇచ్చారన్న మోదీ

హాకీ సీనియర్ ప్లేయర్ శ్రీజేశ్ ఆటకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన భారత హాకీ జట్టుపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. శ్రీజేశ్‌కు రిటైర్‌మెంట్ సందర్భంగా గుర్తుండిపోయేలా ఫేర్‌వెల్ ఇచ్చారని కొనియాడారు. ప్రధానితో భేటీ సమయంలో తన వీడ్కోలుపై శ్రీజేశ్ మాట్లాడుతూ.. "రిటైర్‌మెంట్ గురించి చాన్నాళ్లుగా ఆలోచిస్తూనే ఉన్నా. ఎప్పుడు వీడ్కోలు చెబుతావని నా సహచరులు అప్పుడప్పుడు సరదాగా అడిగేవారు (నవ్వుతూ). దాదాపు 20 ఏళ్లపాటు నా జట్టు కోసం ఆడా. రిటైర్‌మెంట్‌కు మంచి వేదికగా ఉండాలని భావించా. ఇప్పుడు ఒలింపిక్స్‌లో పతకం సాధించాం. ఇంతకంటే మంచి పరిణామం మరొకటి ఉండదు. అందుకే ఈ నిర్ణయం ఇప్పుడే తీసుకున్నా" అని తెలిపాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com